KANCHARLA
మనసులోమాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం..
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర
రాజమహేంద్రవరం | కాకినాడ | కోనసీమ
అమలాపురం | తణుకు | ఏలూరు | భీమవరం

బుధవారం 27 మే 2026 పేజీలు 16

ప్రచండ సూర్య ప్రతాపం..
ఉక్కపోత...

- బోసి పోయిన ప్రధాన రోడ్ లు
- వృద్ధులు చిన్నారులు జాగ్రత్త
- రోజు కూలీలు సతమతం

వేడిమికి తల్లాడిల్లుతున్న జనం వీధులు నిర్మానుష్యం...

మండపేట (మనసులో మాట) మే 26

ఎండలు మండుతున్నాయి. రోజూ 43 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రాత్రి వేళల్లోనూ వాతావరణంలో వేడి ఏ మాత్రం తగ్గడం లేదు. మరోవైపు ఉక్కపోతకుజనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ఎండ మంటలు జనం తట్టుకోలేక పోతున్నారు.సూర్య ప్రతాపం తో జన జీవనం స్తంభించింది.

ఉక్కపోత తో అల్లాడుతున్నారు.

వేడిమి కి తల్లడిల్లుతున్న ప్రయాణికులు రాక పోకలు వాయిదా వేస్తున్నారని చెబుతున్నారు. మండపేట లోని వీధులు నిర్మానుష్యం మారి పోయాయి. ఎప్పుడూ రద్దీ గా ఉండే కేపీ, మెయిన్, వల్లూరి వారి రోడ్ లు బోసి పోయాయి.వృద్ధులు చిన్నారులు జాగ్రత్త గా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. పూట గడవని రోజు కూలీలు ఎండ తీవ్రంగా ఉండటం తో పని చేయలేకపోతున్నారు. మంగళ వారం ఎండ ఠారెత్తించింది. ఉదయం ఏడుగంటల నుంచి భానుడు తన ప్రతాపం చూపాడు. దీంతో మండపేట వాసులు ఇళ్లకే

..మిగతా 2లో

నీట్ పరీక్ష నిర్వహణకు
పగడ్బందీ ఏర్పాట్లు

- 11 పరీక్షా కేంద్రాల్లో జూన్ 21న కాకినాడ జిల్లాలో నీట్-2026 పరీక్ష
- జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేంధిర ప్రసాద్

కాకినాడ (మనసులో మాట) మే 26:

వచ్చే నెల జూన్ 21వ తేదీన జిల్లాలో నిర్వహించనున్న జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్ 2026)ను అత్యంత పగడ్బందీగా, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయం తో పని చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వివిధ శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం

..మిగతా 2లో

ఆగస్టు 14 నాటికి పార్టీ కమిటీల
నియామకం పూర్తి

- పూర్తి పారదర్శకంగా కమిటీల నియామక ప్రక్రియ
- పార్టీ బలోపేతం చేసుకుని స్థానిక ఎన్నికల్లో బలం చాటుదాం
- పార్టీకి సంబంధించి కఠినమైన నియమావళి ఉంటుంది... అందరూ పాటించాలి

2

లోకేష్ శాఖ అక్రమాలపై డిప్యూటీ సీఎం
ఎందుకు నోరు మెదపడం లేదు?

- మాజీ ఎంపీ మార్గాని భరత్ నిలదీత
- రాజమహేంద్రవరంలోని మార్గాని ఎస్టేట్‌లో మీడియా సమావేశంలో మాట్లాడిన వైఎస్ఆర్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్
- డీఎస్సీ పరీక్ష రాసే వ్యక్తికే ప్రశ్నాపత్రాల తయారీ బాధ్యతలు అప్పగిస్తారా?!
- ప్రశ్నాపత్రాల లీకేజీ జరిగిన తర్వాత కూడా సంబంధిత ఉద్యోగిపై చర్యలు తీసుకోలేదు
- టీచర్ ఉద్యోగాలు అమ్ముకునే

2

స్మార్ట్ కిచెన్లకు వ్యతిరేకంగా జూన్ 8న ఛలో కలక్టరేట్

కాకినాడ (మనసులో మాట) మే 26 :

డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం ను స్మార్ట్ కిచెన్లు పేరుతో ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పరాదని కోరుతూ సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం సీ.ఐ.టీ.యూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీ.ఐ.టీ.యూ ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ జిల్లా కార్యదర్శి చంద్రమళ్ళ పద్మ మాట్లాడుతూ

..మిగతా 2లో

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

స్మార్ట్ కిచెన్లకు వ్యతిరేకంగా జూన్ 8న ఛలో కలక్టరేట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా పేర్లు మార్చుతూ గొప్పలు చెప్పుకుంటున్నాయి. కానీ మా బ్రతుకులు మాత్రం ఏమాత్రం మార్పు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నం విరమించుకోవాలని పథకాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్లు విద్యార్థులను నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చి దిద్ది స్వంత బిడ్డలను సాకుతున్నట్టు గా వండిపెడుతున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు 20 రూపాయలు పెంచి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. ఈ పథకాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించి జీవనోపాదిని దెబ్బకొడుతున్నారని వర్కర్లందరూ బాధాకరమని అన్నారు. స్మార్ట్ కిచెన్ ల పేరుతో ప్రైవేటు సంస్థల వారు తెల్లవారు జామున 3 నుండి వండిన ఆహారం స్కూలుకు చేరుకునే సరికి ముద్దలా మారిపోయి చల్లారిపోయిన ఆహారం విద్యార్థులు తినలేక చెత్తకుప్పల్లో పడేస్తున్నారని వాపోయారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఏమాత్రం శ్రద్ధ ఉన్న ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు ఇచ్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని అన్నారు. స్కూల్లోనే అప్పటికప్పుడు వేడివేడిగా వండిన ఆహారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న వర్కర్లకు మెనూ చార్జీలు పెంచి స్కూల్స్ లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం ప్రోత్సహించలే కానీ ప్రైవేటు సంస్థల వారికి లాభాల పంటగా ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు కొమ్ము కాయడం దారుణం అన్నారు. కాకినాడ జిల్లా లో అల్లూరి సీతారామరాజు ట్రస్ట్ వాళ్ళు కొన్ని మండలాల్లో వర్కర్స కి జీతం 1500రూపాయలు మాత్రమే ఇస్తున్నారని, వర్కర్స్ యొక్క జీతం పెంచి నెలకి 3000 రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో మాత్రమే వెయ్యాలని, సంవత్సరానికి రెండు జతలు కాటన్ చీరలు ఇవ్వాలని, కనీస వేతనం 10 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రాజకీయ అధికార వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించే యోచన విరవించు కోవాలని కోరుతూ జూన్ 8 వ తేదీన రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికు లందరూ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమం లో అనంతలక్ష్మి, సత్యవతి, వెంకటలక్ష్మి, సుబ్బమ్మ, లక్ష్మి, మునికాంత తదితరులు పాల్గొన్నారు

లోకేష్ శాఖ అక్రమాలపై డిప్యూటీ సీఎం ఎందుకు నోరు మెదపడం లేదు?

రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 26:

"ప్రశ్నిస్తా..నిలదీస్తా" అంటూ పార్టీ పెట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ శాఖలో జరిగిన డీఎస్సీ అక్రమాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని వైఎస్ఆర్ సీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ నిలదీశారు. మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్రంలో భారీ స్కామ్ జరిగిందని, ఒక్కో టీచర్ పోస్టును రూ.15 లక్షల చొప్పున అమ్ముకున్నారనే ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ నుంచి మెరిట్ లిస్ట్ దాచిపెట్టడం వరకు మొత్తం నియామక ప్రక్రియపై సిట్టింగ్ జడ్జితో విచారణ లేదా సీబీఐ దర్యాప్తు జరిపించాలని రాజమహేంద్రవరంలోని మార్గాని ఎస్టేట్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన డిమాండు చేశారు. రాజమహేంద్రవరంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పవన్ కళ్యాణ్ సమీక్ష చేయాలని సూచించారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడటం కాదా?

"డీఎస్సీ2025 పరీక్ష రాసే వ్యక్తికే ప్రశ్నా పత్రాల తయారీ బాధ్యతలు అప్పగించారు. ప్రశ్నా పత్రాలు లీకయిన తర్వాత కూడా ఆ ఉద్యోగిని ఎందుకు సస్పెండు చేయలేదు.. ఎందుకు కేసు నమోదు చేయలేదు? 'ప్రశ్నిస్తా..నిలదీస్తా' అంటూ పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్.. నారా లోకేష్ శాఖలో జరిగిన అక్రమాలపై ఎందుకు ప్రశ్నించడం లేదు? వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎలాంటి సిఫార్సులు లేకుండా ప్రతిభ ఆధారంగా 1.2 లక్షల సచివాలయ ఉద్యోగాలు ఇచ్చింది. అది చరిత్ర. కానీ మెగా డీఎస్సీ పేరుతో భారీ ప్రచారం చేసి చివరకు స్కామ్‌కు తెరలేపారు. ఈ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.. లేకపోతే సీబీఐకి అప్పగించాలి. 3.36 లక్షల మంది పరీక్షలు రాస్తే ఒక్కో పోస్టును రూ.15 లక్షల చొప్పున అమ్ముకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడటం కాదా? నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చిందో చెప్పాలి" అని భరత్ డిమాండు చేశారు.

గోదావరి నది కలుషితం కాకుండా వైయస్ జగన్ చర్యలు..

"గోదావరి వంటి జీవనది కలుషితం కాకుండా ఉండాలని గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.756 కోట్లతో డీపీఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించింది. నేను ఎంపీగా ఉన్న సమయంలో గజేంద్రసింగ్ షేకావత్ ద్వారా ఎన్ఆర్‌సీపీ స్కీమ్‌లో రూ.88 కోట్లు తీసుకువచ్చాం. పేపర్ మిల్లు నుంచి వచ్చే కలుషిత నీటిని పూర్తిగా శుద్ధి చేసిన తర్వాతే గోదావరిలో వదలాలి. రాజమహేంద్రవరంలో రోజుకు 80 ఎంఎల్‌డీ మురుగు నీరు వస్తోంది. మా హయాంలో

ఆగస్టు 14 నాటికి పార్టీ కమిటీల నియామకం పూర్తి

కోస్తాంధ్ర బ్యూరో

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

'ఆగస్టు 14వ తేదీ నాటికల్లా పార్టీ కమిటీల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సన్నాహాలు మొదలుపెట్టాము. పూర్తి పారదర్శకంగా కమిటీలు నియామకం ఉంటుంది. పార్లమెంటు వారీగా కమిటీలు పంపిస్తాను' అని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఆగస్టు 15వ తేదీన మనం నియమించిన కొత్త కమిటీలు ప్రతి నియోజకవర్గంలో జాతీయ జెండాను ఘనంగా ఎగురవేసి, స్వాతంత్ర్య దినోత్సవాన్ని చేసుకోవాలన్నది తన ఆకాంక్ష అని చెప్పారు. ప్రతి పార్లమెంటు కమిటీలో అవగాహన ఉన్న నాయకులను, నా మాట వినే కొంత మందిని పంపుతానని.. వారితో పాటు కనీసం పార్టీ ప్రారంభించినప్పటి నుంచి వెన్నంటే ఉన్న సాధక్, నిలకడగా సభ్యత్వాలు చేసిన మరో ముగ్గురిని, పార్టీకి పని చేసి స్థానిక రాజకీయాలపై అవగాహన ఉన్న మరి కొందరు ఉంటారు' అని చెప్పారు. సోమవారం రాత్రి జనసేన పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.."వీరు పార్లమెంటరీ కమిటీ కాదు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంత మంది సాధక్ లు ఉన్నారు. ఎంత మంది నాయకులు ఉన్నారు. వారు ఏం పని చేశారు అనేది ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది. పార్టీలో మీరు చేసిన పని తాలూకు వివరాలు ఈ కమిటీకి ఇవ్వండి. కమిటీకి సహకరించేందుకు 20 మంది సాధక్స్ ని పెడతాను. ఎవరు పని చేశారో తెలుసుకోవడానికి నాయకులని పంపడం లేదు. పని చేసిన 20 మంది సాధక్ లను పంపుతున్నాను. ఆ కమిటీ కేంద్ర కార్యాలయానికి ఆ వివరాలు అందిస్తుంది. వాటిని పారదర్శకంగా పరిశీలన చేసి అందరి ఆమోదయోగ్యంతో ఇంఛార్జ్, కోశాధికారిగా ఇలా పార్టీ నిర్మాణం చేపడతాం" అన్నారు.

జాతీయ అర్హత పరీక్ష నీట్ నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. గత మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను ఎన్ఏటీ రద్దు చేసిన నేపథ్యంలో జిల్లాలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడారు. జూన్ నెల 21 వ తేదీన కాకినాడ జిల్లా వ్యాప్తంగా మొత్తం 11 పరీక్షా కేంద్రాల్లో 3,162 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు (దివ్యాంగులకు సాయంత్రం 6. 15 వరకు) పరీక్ష జరుగుతుందని, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల వద్ద తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య బృందాలు, అంబులెన్స్ సదుపాయాలను సిద్ధం చేయాలని ఏపీఈపీడీసీఎల్, వైద్య ఆరోగ్య శాఖలను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా సామగ్రి భద్రత రవాణా విషయంలో ఎటువంటి అలసత్వం వహించరాదని, స్ట్రాంగ్ రూమ్‌ల నుండి మెటీరియల్‌ను పోలీస్ బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించనున్నట్లు ఆయన చెప్పారు. పరీక్షా కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణకు గాను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తగినంత మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతనే పరీక్షా కేంద్రంలోకి అనుమతించాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా మహిళా, పురుష పోలీసులను నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. అలాగే పరీక్ష సజావుగా సాగేందుకు వీలుగా అన్ని పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ సెక్షన్163 (పాత సీఆర్‌పీసీ 144 సెక్షన్) ప్రకారం ఆంక్షలు అమలులో ఉంటాయని, కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలు, జామర్లను ఏర్పాటు చేయడంతో పాటు ప్రతీ గదిని వీడియోగ్రఫీ చేయాలని జిల్లా స్పష్టం చేశారు.

ప్రచండ సూర్య ప్రతాపం..ఉక్కపోత...

(మొదటిపేజీ తరువాయి)

పరిమితమయ్యారు. మరో వారం రోజుల పాటు మండపేట నియోజకవర్గం లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మున్సిపాల్టీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. ప్రధాన రహదారులు, కూడళ్లు, మార్కెట్లు జన సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. వేసవి తాపాన్ని మూగ జీవాలు తట్టుకోలేకపోతున్నాయి. మండపేట నియోజకవర్గం లో ఉపాధి హామీ పథకం పనులు ఎక్కువ గా చేపట్టారు.మండపేట నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఈ పనులు చేస్తున్నారు. ఉపాధి వేతనదారులు కూడా వేసవి తాపానికి అల్లాడిపోతున్నారు. కొందరు చెట్ల కిందకు చేరుతున్నారు. చిన్నారులు వృద్ధులు ఎండ కి విలవిల్లాడిపోతున్నారు.

వడగాల్పులు.. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి...

వడగాల్పుల తీవ్రత పెరిగింది. తూర్పు గోదావరి జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ నేపథ్యంలో బయట తిరగడం అంత సేఫ్ కాదు. నిర్లక్ష్యంగా ఉంటే వడగాల్పులు ప్రాణాలనే హరిస్తాయి. పిల్లల నుంచి పెద్దల వరకు తప్పకుండా జాగ్రత్తలు పాటించాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేందుకు ప్రయత్నించండి. ఇంట్లో ఉండటమే సురక్షితం. గాల్పుల ప్రభావం ఇళ్లల్లో ఉండేవారి మీద కూడా చూపుతుంది. మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకపోవడమే ఉత్తమం.ఎండ తీవ్రత తగ్గేవరకు ఇంట్లో ఉండటమే సురక్షితం. కాటన్ లేదా పలుచటి దుస్తులు మాత్రమే ధరించండి. బయటకు వెళ్తే లేత రంగు (లైట్ కలర్) దుస్తులను మాత్రమే వేసుకోండి. ఎండలోకి వెళ్లేప్పుడు చేతులను పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లేప్పుడు క్యాప్ పెట్టుకోండి. లేదా గొడుగు తీసుకెళ్లండి. బైక్ మీద వెళ్తే హెల్మెట్ తప్పనిసరి. వడగాల్పులు తగలకుండా చెవులకు రుమాలు కట్టుకోండి. కళ్లకు సన్‌గ్లాస్ పెట్టుకోండి.నీరు ఎక్కువగా తాగండిగాల్పుల వల్ల శరీరం పొడిబారుతున్నట్లు అవుతుంది. వీలైనంత వరకు ఎక్కువ నీరు తాగండి.నీరు ఎక్కువగా తాగడం వల్ల చెమట పట్టి శరీరం చల్లగా ఉంటుంది. నీరు తాగడం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు లోనుకాకుండా ఉంటుంది. రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. 40 డిగ్రీల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లయితే రోజుకు ఒక గ్యాలన్ నీరు తీసుకోవాలి. బరువు ఎక్కువగా ఉండేవారు ఎక్కువ నీరు తాగడం ఉత్తమం. మద్యం తాగితే శరీరం డీహైడ్రేషన్‌కు గురవ్వుతుంది. కాబట్టి, మద్యానికి దూరంగా ఉండండి. సూర్య కిరణాలు నేరుగా ఇంట్లోకి రాకుండా డోరు కర్టెన్లు వేసి ఉంచండి. వడగాల్పులు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలు తలుపులు మూసేయండి. ఎండాకాలంలోసీలింగ్ ఫ్యాన్ కంటే టేబుల్ ఫ్యాన్ వాడటం మంచిది. కిటికీల వద్ద టేబుల్ ఫ్యాన్ పెట్టవద్దు. అది వేడి గాలిని లోపలికి లాగుతుంది. ఇంట్లోని వేడి బయటకు పోవాలంటే టేబుల్ ఫ్యాన్‌ను కిటికీ వైపుకు తిప్పండి. వడగాల్పుల్లో బయటకు వెళ్ళేప్పుడు ఒక వాటర్ బాటిల్‌ను వెంట తీసుకెళ్లండి. గది చుట్టూ చల్లటి గుడ్లను వేలాడదీయడం వల్ల ఇంటిని కాస్త చల్లగా ఉంచుకోవచ్చు. వేడి తీవ్రత ఎక్కువ ఉన్న సమయంలో వ్యాయామాలు వద్దు. వీలైతే తెల్లవారుజామున పూర్తి చేయండి. ఎండలో పార్క్ చేసి ఉన్న కారులో చిన్నారులను వదిలి వెళ్లకండి. అది ప్రాణాలకే ముప్పు. పిల్లలను ఎండలో ఆడనివ్వకండి. వాంతులు, తల తిరగడం వంటివి ఏర్పడితే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. ఎండలోకి వెళ్లేప్పుడు తప్పనిసరిగా సన్‌స్క్రీన్ లోషన్స్ వాడాలి. వేసవిలో పరిశుభ్రత చాలా అవసరం.

ఖరీఫ్ సాగుకు రైతులు ముందస్తు ప్రణాళికతో సిద్ధం కావాలి

- **కాజులూరు మండలం కోలంక పెదలంకగ్రామలలో రైతులకు అవగాహన కార్యక్రమం**

కాజులూరు, మనసులో మాట, మే 26

మండలంలోని కోలంక పెదలంక గ్రామలలో మంగళవారం "ఖరీఫ్2026 సాగుకు సమాయత్తం" పేరిట రైతులకు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఖరీఫ్ సాగుపై రైతులకు పలు కీలక సూచనలు అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో ఎల్నినో ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగుకు సిద్ధం కావాలని సూచించారు. జూన్ 1 నాటికి సాగునీరు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ముందుగానే వరి నారు వేసుకొని, జూన్ 15 నుంచి 30వ తేదీలోపు విత్తనాలు చల్లి నారుమళ్ళను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అలాగే జూలై 31 నాటికి వరి నాట్లు పూర్తి చేయాలని సూచించారు. వరి సాగులో వెదజల్లే పద్ధతిని మానుకుని ఊడ్చే విధానాన్ని అవలంబించాలని రైతులకు సూచించారు. తక్కువ కాలపరిమితి గల వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని, ముఖ్యంగా ఎంటీయూ 7029 వంటి 150 రోజుల కాలపరిమితి గల వంగడాలు అనుకూలమని వివరించారు. ఎరువుల వినియోగంలో నానో ఎరువులను ప్రోత్సహిస్తూ, ముఖ్యంగా యూరియా లభ్యత కోసం ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ ఐడి పొందాలని తెలిపారు. ఇంకా ఫార్మర్ ఐడి పొందని రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ శాఖ అందిస్తున్న వాతావరణ సమాచారం, చీడపీడల నివారణ సూచనలు, రాయితీ విత్తనాలు, యంత్ర పరికరాల వివరాలు తదితర సమాచారాన్ని రైతులు "ఏపీఎంఎస్" మొబైల్ యాప్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని అధికారులు తెలిపారు.

అదేవిధంగా సాగుచేసిన పంట విస్తీర్ణాన్ని పీఎంఎఫ్‌బీవై పథకం కింద పంట బీమాలో నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎరువుల సరైన వినియోగం, మట్టి నమూనా పరీక్ష కిట్ వినియోగంపై రైతులకు ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి ప్రసన్న, దుర్గాప్రసాద్, కోటిపల్లి డీసీ దాట్ల విజయ గోపాల రాజు, సహకార సంఘ అధ్యక్షుడు బోండా వెంకట నరసింహనాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షుడు దాట్ల బుచ్చిబాబు, రైతులు జంపన కృష్ణంరాజు, నామ సీతారామం, బోండా వెంకటేశ్వరరావు, బొండా సముద్రయ్య, నందికోళ్ళ సత్తిబాబు, రాయుడు గోవిందరావు, పెద్దిరెడ్డి రాజు నిమ్మకాయల రామ్మూర్తి పాలిక శివయ్య నామా వెంకన్నబాబు శీలం సత్యనారాయణ వాసంశెట్టి మల్లేశ్వర రావు నామా శంకరం తదితరులతో పాటు పెద్ద ఎత్తున కౌలు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య

- **ఎంఈఓ నరసింహామూర్తి**

రాజోలు మే 26, మనసులో మాట:

విద్యార్థులకు ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖ అధికారి నరసింహమూర్తి పేర్కొన్నారు. ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా 5 సంవత్సరముల వయస్సు నిండిన పిల్లలను పాఠశాలలలో ప్రవేశం కల్పించేందుకు ఎంఈఓ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు మండలం పొన్నమండ, కాట్రేనిపాడు, గాంధీపురం, మెరకపాలెం గ్రామాల్లో బడి పిలుస్తోంది రా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ బడులలోనే ఉపాధ్యాయులు నాణ్యవంతమైన విద్య అందిస్తున్నారని, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, మనబడి మన భవిష్యత్తు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు, పాల్ లాబ్స్, కంప్యూటర్స్, ఐఎఫ్పి ఫ్యానల్స్ వంటి సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ బడులలో మాత్రమే క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. మీ పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. 10వ తరగతి ఫలితాలలో మన ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులే అత్యధిక మార్కులు సాధించారని, ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. అలాగే శివకోటి గ్రామంలో 18 ఎకరాల కాలనీ లో కూడా బడిపిలుస్తోంది. రా.. కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కస్తూరి హనుమంతరావు, కె.సరస్వతి, ఉపాధ్యాయులు పయిడిపర్తి వి.విసత్య నారాయణ మూర్తి, మామిడిశెట్టి ప్రసాద్, వల్లూరి విజయ ప్రసాద్, దొంగ సత్యనారాయణ, ఉండవల్లి శ్రీనివాస్, కె.రాజబాబు, కె.కోటేశ్వరి, సిఆర్ఎంటి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- **ఏ ఐ వై ఎఫ్ ఏలూరు జిల్లా కన్వినర్ తొర్లపాటి. రాజు**

చింతలపూడి (మనసులో మాట) మే 26:

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన విద్యాసైద్ధాంతికసాంస్కృతిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కన్వినర్ తొర్లపాటి.రాజు కోరారు. చింతలపూడి స్థానిక సిపిఐ కార్యాలయంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ముఖ్య నాయకులతో కలిసి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తొర్లపాటి. రాజు మాట్లాడుతూ పల్నాడు జిల్లా కోటప్పకొండ లో జూన్ 1 నుండి 5వ తేదీ వరకు జరగబోతున్న రాష్ట్ర విద్య వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ప్రస్తుత దేశ రాజకీయ పరిస్థితుల్లో యువత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ(ఎన్ డి ఏ) ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు, రాష్ట్ర హక్కులను నిర్లక్ష్యం చేసే ధోరణి దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తి కాపాడటంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్య దేశంలో అత్యంత తీవ్రమైన సంక్షోభంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వా శాఖలో ఖాళీగా వున్నా పోస్టులను భర్తీ చేయడంలో విఫలమవుతున్నాయని, ప్రైవేటీకరణ విధానాలతో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయని, విద్య పూర్తి చేసిన యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడుతున్నదని తెలిపారు. "ఒకవైపు చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవు, మరోవైపు కాంట్రాక్ట్ విధానం, అవుట్‌సోర్సింగ్ పేరుతో శ్రమ దోపిడీ పెరుగుతోంది" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని అదేవిధంగా నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాటలు బుటాకపు మాటలే ఈనాటికి అమలు కాలేదని విమర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాలో ఉన్న యువత కు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత పెద్ద ఎత్తున ఇతర దేశాలకు వలసలు వెళ్ళిపోతున్నారని , వలసలు నివారణ చేపడతామని చెప్పిన కూటమి నాయకులు పూర్తిగా విఫలమయ్యారు అని అన్నారు. ఈ యొక్క శిక్షణ తరగతులలో అనేక అంశాలు పై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకులు శేఖర్, చందు, అంబేద్కర్, వంశీ, లోకేష్, గోపి చందు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వంతో స్పందించిన ఎమ్మెల్యే

చింతలపూడి (మనసులో మాట) మే 26 :

చింతలపూడి మండలం ఎండపల్లి మల్లేశ్వరం గ్రామం నుంచి యడ్లబలరాం దంపతులు సీఎం ఆర్ఎఫ్ అప్డేట్ తెలుసుకోవడం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి రావడం గమనించిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగారోషన్ కుమార్ పైకి మెట్లు ఎక్కి రావడానికి ఇబ్బంది పడుతున్నారని గుర్తించి స్వయంగా కిందకు వెళ్లి పరామర్శించారు.అనంతరంసీఎంఆర్ఎఫ్విభాగసిబ్బందితో మాట్లాడి సంబంధిత వివరాలను తెలుసుకొని, అవసరమైన ప్రక్రియలను పూర్తి చేయించాలని సూచించారు. అలాగే ప్రస్తుత తీవ్రమైన ఎండల నేపథ్యంలో అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని,కార్యాలయానికిఫోన్‌ద్వారాసంప్రదించి సమాచారంతెలుసుకోవచ్చనియడ్లబలరాందంపతులకు ఎమ్మెల్యేసూచించారు.ప్రజలసమస్యలను దగ్గరగా తెలుసుకుంటూ, ప్రతి ఒక్కరిపట్ల ఆప్యాయతతో వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్ తీరుపై స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు.

స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి

తాడేపల్లిగూడెం (మనసులో మాట) 26 :

తాడేపల్లిగూడెంను స్పోర్ట్స్ హబ్ గా తీర్చడానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ కృషి చేస్తున్నారని మున్సిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ అన్నారు. మంగళవారం తాడేపల్లిగూడెం ఎంసీజీ గ్రౌండ్ లో శ్రీ వేంకటేశ్వర ఓపెన్ క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే క్రికెట్ స్టేడియం అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తాడేపల్లిగూడెం నుంచి తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటామన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను మాట్లాడుతూ క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి ఎమ్మెల్యే చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. టోర్నమెంట్ నిర్వాహకులు తుమరాడ చిన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పి జి ఆర్ ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కమిషనర్ కే. టి.సుధాకర్ ఆదేశాలు

కాకినాడ (మనసులో మాట) మే 26

కాకినాడ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ప్రజా అర్జీలను వేగ వంతంగా పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొవాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కర వ్యవస్థలో అదనపు కమిషనర్ కే.టీ. సుధాకర్ పాల్గొని అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 20 అర్జీలు అందగా, వాటిని త్వరి తగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగాధికారులకు ఆయన సూచించారు. అంతకు ముందు నిర్వహించిన డయల్ యువర కమిషనర్ కార్యక్రమంలో ముగ్గురు ఫోన్ ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డిప్యూటి కమిషనర్ కె.శ్రీనివాస్,, ఎస్.ఈ పి.వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, ఏ సి పి డి . శ్రీనివాసరావు,డిసి పి కృష్ణారావు, ఇఇ కనకరావు, టిపిఆర్ఓ శైలజ ,మేనేజర్ శిరీష కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ తరపున 223 బి ఎల్ ఏ ల నియామకం

మండపేట (మనసులో మాట) మే 26

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున మండపేట నియోజకవర్గం లోని 223 బూత్‌లకు బూత్ లెవల్ ఏజెంట్ల (బి ఎల్ ఏ) పేర్ల జాబితాను మండపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దా ర్ తేజేశ్వరరావుకు అందజేశారు.నియోజకవర్గ బూత్ కన్వీనర్ పోతుల ప్రసాద్, టౌన్ బూత్ కన్వీనర్ సూరంపూడి సత్య ప్రసాద్, మూడు మండలాల బూత్ కన్వీనర్లు ఏలేటి గంగరాజు, గంధం వరప్రసాద్, పోతంశెట్టి సత్యనారాయణ రెడ్డి బి ఎల్ ఏ ల వివరా లను అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణలో భాగంగా జరుగుతున్న ఓట్ల తొలగింపు, చేర్పులు, మార్పుల ప్రక్రియలో తమ బి ఎల్ ఏ ల పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. బి ఎల్ ఓ లతో బి ఎల్ ఏ లను అనుసంధానించి ఓటర్ల జాబితా ఆధునీకరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహిం చాలని తహసీల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, వైసిపి జిల్లా కార్యదర్శి టేకుమూడి శ్రీను, యారమాటి వెంకన్న బాబు, మండపేట ని యోజకవర్గం వైసీపీ ఆర్ టి ఐ కన్వీనర్ మందపల్లి రవి కుమార్, ముక్కా దాలియా, పలివెల మధు, కోళ్ళ శ్రీను, తణుకు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కోనసీమలో కేరళ తరహా
కొబ్బరి ఆహార ఉత్పత్తుల తయారీపై అధ్యయనం

- జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్

అమలాపురం(మనసులోమాట) మే 26

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నాన్‌రెసిడెంట్ కేరళీస్ ఫుడ్స్ సహకారంతో, కొబ్బరి ఆధారిత విలువధారిత ఆహార ఉత్పత్తుల స్థానిక తయారీ సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక అధ్య యనం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ వెల్లడించారు.మంగళవారం స్థానిక కలె క్టరేట్‌లో ఎన్.ఆర్.కె ఫుడ్స్ ప్రతినిధి డాక్టర్ వేణు గోపాల్‌తో కలెక్టర్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. మార్కెట్‌లో అత్యధిక డిమాండ్ ఉన్న కొబ్బరి ఉత్పత్తుల తయారీ, అందులోని సాంకేతిక విధివిధానాలపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్ర మల శాఖ, జిల్లా పరిశ్రమల కేంద్రం సమన్వ యంతో స్థానిక కొబ్బరి రైతులకు ఆర్థికంగా గరిష్ట ప్రయోజనం చేకూర్చేలా సన్నాహక చర్యలు చేప డుతున్నట్లు తెలిపారు. కేరళ మూలాలు కలిగిన ఎన్.ఆర్.కె ఫుడ్ ప్రొడక్ట్స్ సంస్థ సహజ సిద్ధమైన కొబ్బరి ఉత్ప త్తుల తయారీలో అంతర్జా తీయ ప్ర మాణాలు పాటిస్తోందని, కేరళలోని కన్నూర్‌లో ఉన్న భారీ ప్రాసెసింగ్ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ వేలాది కొబ్బరికా యలను ప్రాసెస్ చేస్తూ పలు రకాల ఉత్ప త్తులను మార్కెట్లోకి తెస్తున్నారని కలె క్టర్ వివ రించారు.ప్రధాన కొబ్బరి ఆధారిత ఉత్ప త్తులైనద్రవ కొబ్బరి పాలు కూరలు, సూప్‌లలో ఉపయోగించడానికి వీలుగా ప్యాక్‌లలో లభ్య మవు తాయన్నారుకొబ్బరి క్రీమ్ బేకరీ వంట కాలకు అనువుగా ప్రత్యేక ప్యాకెట్లలో సరఫరా చేస్తారన్నారు.

ఘనీభవించిన తురిమిన కొబ్బరి ఎటువంటి రసాయ నాలు లేకుండా సహజ సిద్ధంగా నిల్వ ఉంచుతార న్నారు.జోయా కొబ్బరి నీరు బాటిళ్ల లో ప్యాక్ చేసిన సహజ సిద్ధమైన కొబ్బరి నీటితో పాటు, వివిధ ఫ్లేవర్డ్ జ్యూస్‌ల రూపంలో అంది స్తారన్నారు.ఎండిన కొబ్బరి పొడి, వంటలు, బేకింగ్‌కు ఉపయోగపడేలా హై ఫ్యాట్ లోఫ్యాట్ రకాల్లో లభిస్తుంద న్నారు.అత్యాధునిక సాంకేతి కతతో ప్యాక్ చేసిన తాజా కొబ్బరి ముక్కలను ఎన్.ఆర్.కె ఫుడ్స్ సరఫరా చేస్తోంద న్నారు.ఇతర ఉత్పత్తులు వైద్య పరిశోధనలు కొబ్బరి ఉత్పత్తు లతో పాటు సో యా జీడిపప్పు, బాదం మిల్క్, కబాబ్స్, చిక్కీలు, కొబ్బరి కారం వంటి ఉప ఉత్ప త్తులను కూడా ఈ సంస్థ తయారు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యం గా, వర్జిన్ కోకోనట్ ఆయిల్ ద్వారా క్యాన్సర్ నియం త్రణ డ్రగ్ (ఔషధం) తయారీపై ప్రస్తుతం వైద్య నిపుణులు కీలక పరిశోధ నలు చేస్తున్నట్లు ఆయన ఈ సం దర్భంగా వెల్లడిం చారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లాలోని ప్రముఖ ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలు కృష్ణం రాజు, గోపాలరాజు ఇతర ప్రతిని ధులు పాల్గొన్నారు.

గోమాతకు జాతీయ జంతువు హోదా కల్పించాలి

- టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్

మండపేట (మనసులో మాట) మే 26

గోమాత కు జాతీయ జంతువు హోదా కల్పించాలని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ పేర్కొ న్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షు లు మహమ్మద్ ఫరూఖ్ షిబ్లీ పరివేక్షణ లో గత 12 సంవత్సరాలుగా ఆవు ను (గోమాతను) జాతీయ జంతువుగా ప్రక టించాలని ఆంధ్రప్రదేశ్ లోని ముస్లింలు నిరంతరం డిమాండ్ చేస్తూ వస్తున్నార న్నారు.ఈ విషయం పై హిందువు సోదరుల మనోభావాలను గౌరవించాల ని నాడు నేడు ఒకే మాట పై ముస్లిం లు ఏక అభిప్రాయం తో ఉన్నారన్నారు. దేశంలో హిందూ సోదరుల మనోభావాలకు గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశం తో, సామాజిక సామరస్యం పరస్పర గౌరవ భావనతో భారతదేశం లో ముస్లిమ్ మత పెద్దలు గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతున్నారని పేర్కొన్నారు. నిరంతరం గా ఈ డిమాండ్‌ను ముందుకు తీ సుకెళ్తున్నరన్నారు.మతాలు వేరు కావచ్చు అంతా ఒకటే పరస్పర గౌరవం అందరి బాధ్యత గా అయన స్పష్టం చేశారు. గో సంరక్షణ, సామాజిక ఐక్యత, సౌభ్రాతృత్వం కోసం దేశంలో ముస్లిం మత పెద్దలు, ముస్లిం రాజకీయా నాయకులు కృషి చేస్తున్నారన్నారు. ఈ డిమాండ్ నెరవేరే వరకు కేంద్రప్రభుత్వం పై వత్తిడి చేయాలని దేశం లోని ముస్లిం పెద్దలకు అయన విజ్ఞప్తి చేశారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- మండపేటలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్

మండపేట (మనసులో మాట) మే 26

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండపేట పురపాలక సంఘం మంగళవారం ఉదయం 6 గంటల నుండి 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు ఆధ్వర్యంలో బ్యాంకు కాలనీ ఏరియా, సెయింట్ అన్స్ స్కూల్ వెనుక వీధుల్లో రోడ్ల మా ర్జిన్లలోని తుప్పలు, ఖాళీ స్థలాల్లోని పిచ్చి మొక్కలను తొలగించారు. రోడ్లను శుభ్రం చేశారు. డొక్కా సీతమ్మ వాకర్స్ క్లబ్ అసోసియేష న్ సభ్యులు స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో డి.ఇ.కె. శ్రీనివాస్, ఏ ఇ లు దాసరి పవన్, అనూష,ఆర్.ఓ ఎం. రవి, ఆర్ ఐ కొత్తపల్లి సత్తిబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. సత్తిరాజు, మేనే జర్లు వి. శ్రీనివాసరావు, డి.ఆర్.ఎస్. శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, సచి వాలయ సెక్రటరీలు, మెప్మా సి.ఎం.ఎం.పి. సుజాత, సి.ఓ లు, ఆర్పీలు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది అశోక్ , రవి, లీలా కృష్ణ, రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ టీవీ రంగారావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మండపేటలో మున్సిపల్ 'క్లీన్ స్వీప్ విజయవంతం గా చేపట్టినట్లు తెలిపారు.పిచ్చి మొక్కలు పెరిగి పోకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు.వాకర్స్ క్లబ్ భాగస్వామ్యంతో పారిశుద్ధ్య పనులు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది సేవలు కొనియాడారు.

30న జాబ్ మేళా

- ప్రముఖ కంపెనీలలో ఉద్యోగావకాశాలు

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

ప్రముఖ కంపెనీలలో పనిచేసేందుకు ఈ నెల 30వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి మోడల్ కెరీర్ సెంటర్, జిల్లా ఉపాధి కార్యాలయం, రాజమహేంద్రవరంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ శిరీష తెలిపారు. ఆసక్తి గల పురుషులు, మహిళలు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు, బయోడేటా, జిరాక్స్ కాపీలతో హాజరు కావలసిందిగా కోరారు. మరిన్ని వివరాలకు 95332 21189 నెంబర్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుల పని భారం తగ్గించాలి

నిడదవోలు (మనసులో మాట) మే26.

తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్ నిడదవోలు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులకు పనిభారం తగ్గించాలని నిడదవోలు ఏపీ మున్సిపల్ ఉద్యోగులు & వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వలరాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు యూనియన్ ఆధ్వర్యంలో పారిశుధ్య విభాగంలో కార్మికుల సంఖ్య పెంచాలని ధర్నా నిర్వహించారు రాంబాబు మాట్లాడుతూ ప్రస్తుతం మున్సిపాలిటీ సుమారు 50వేల మంది జనాభా 32వార్డులతో విస్తరించి ఉందని కానీ పారిశుధ్య కార్మికులసంఖ్య పట్టణం విస్తరణకు సరిపడా కార్మికులు లేనందున కార్మికులపై పని భారం పెరిగిపోయిందని టౌన్లో 110మంది కార్మికుల్లో సుమారు 15మంది ఆఫీసు స్టాఫ్ గాను మరికొంత మంది సెలవుల్లో ఉండటం ఉన్న సిబ్బందితో పని చేయించటం ద్వారా 10మంది చేసే పనిని ఇద్దరు ముగ్గురు తో చేయించటం ద్వారా కార్మికులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని రాంబాబు తెలిపారు. నగర పంచాయతీ గా ఉన్న కొవ్వూరు మున్సిపాలిటీలో 180మంది పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారని స్పెషల్ గ్రేడ్ నిడదవోలు మున్సిపాలిటీలో 100మంది కూడాలేరని "ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం "క్లీన్ స్వీప్ "జయప్రదం కావాలంటే కార్మికుల సంఖ్య పెంచాలని కార్మికులు సంఖ్య పెంచకుండా ప్రత్యేక క్లీన్ స్వీప్ కార్యక్రమం జయప్రదం కాదని ఎండలు ఉక్కపోత అధిక ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని అధికారులు కార్మికుల ఆరోగ్య సంరక్షణకోసం ఆలోచించాలని రాంబాబు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీ. చిరంజీవి బి. సాయి రమణ బి. నాగేశ్వర రావు బి. కొండా పద్మా భవాని, అనూషా తది తరులు పాల్గొన్నారు.

మెగా డీఎస్సీపై వైఎస్సార్‌సీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

- సుంకర పావని

కాకినాడ (మనసులో మాట) మే 26

నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న చరిత్ర జగన్‌ది. పారదర్శకంగా మెగా డీఎస్సీ పూర్తి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది.గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని నిరుద్యోగులను నట్టేట ముంచి, ఒక్కటంటే ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ కూడా సక్రమంగా ఇవ్వని వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పై మాట్లాడే నైతిక హక్కు లేదు.

లక్షలాది మంది నిరుద్యోగుల కలలను సాకారం చేస్తూ, ఇచ్చిన మాట ప్రకారం రికార్డు సమయంలో ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తి చేస్తుంటే. ఓర్వలేక వైఎస్సార్‌సీపీ నేతలు బురదజల్లే రాజకీయాలకు తెరలేపారు.వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా చేసిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవం, కల్పితం. డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి పేపర్ లీకేజీలు కానీ, అక్రమాలు కానీ జరగలేదు. అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో,నిష్పక్షపాతంగా పరీక్షలు నిర్వహించాం. అభ్యర్థుల డేటా డిలీట్ అయిందనడం నిరుద్యోగులలో గందరగోళం సృష్టించే కుట్ర మాత్రమే. అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి ర్యాంక్ వచ్చిందంటూ చేస్తున్న ప్రచారం కేవలం దుష్ప్రచారం. పరీక్ష రాసే అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సమాన అవకాశం కల్పించబడింది. ఎక్కడా ఎలాంటి డేటా మాయం కాలేదు. ప్రతి అభ్యర్థి మెరిట్ మార్కులు ఆన్‌లైన్‌లో స్పష్టంగా అందుబాటు లో ఉన్నాయి. ఎంపికైన అభ్యర్థులకు డిజిటల్ పద్ధతిలో త్వరితగతిన సమాచారం అందించడం పారదర్శకతకు నిదర్శనం. గతంలో లాగా అభ్యర్థులను కార్యాలయాల చుట్టూ తిప్పించకుండా, నేరుగా వారి మొబైల్‌స్‌కు అధికారిక సమాచారం పంపాం. మెరిట్ లిస్టులు కూడా నిబంధనల ప్రకారమే విడుదలవు తున్నాయి.స్పోర్ట్స్ కోటా పోస్టులను రూ. 15 లక్షలకు అమ్ము కున్నారనడం జగన్ కల్పిత కథలకు పరాకాష్ట అన్నారు. క్రీడా ధృవీకరణ పత్రాల పరిశీలనను స్క్రీనింగ్ కమిటీ ద్వారా అత్యంత కఠినంగా నిర్వహించాం. అర్హులైన నిజమైన క్రీడాకారులకే ఉద్యోగాలు దక్కాయి. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వపాలనలో జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగులను మోసం చేసింది నిజం కాదా? మీ హయాంలో డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూసి ఎంతోమంది అభ్యర్థులు వయోపరిమితి దాటి నిరాశకు గురైన మాట వాస్తవం కాదా? కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మెగా డీఎస్సీని విజయవంతం గా పూర్తి చేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోంది. సిబిఐ విచారణల గురించి మాట్లాడే అర్హత ఏనాడూ కోర్టుల చుట్టూ తిరిగే వైఎస్సార్‌సీపీ నేతలకు లేదు. తప్పు చేసినట్లు ఆధారాలు ఉంటే చూపించాలి తప్ప, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తే నిరుద్యోగ యువత నమ్మే పరిస్థితిలో లేరు. ఇప్పటికైనా వైఎస్సార్‌సీపీ నేతలు తమ సంకుచిత రాజకీయ స్వార్థం కోసం నిరుద్యోగుల భవిష్యత్తును, మెగా డీఎస్సీని వివాదాల్లోకి లాగడం ఆపాలని పావని ఈ సందర్భంగా హెచ్చరించారు

పాత చింతలపూడి గ్రామంలో క్లీన్ స్వీప్ కార్యక్రమం

చింతలపూడి (మనసులో మాట) మే 26 :

ఐటిడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ. అనీష్ కుమార్ ఆధ్వర్యంలో పాత చింతలపూడి గ్రామంలో మంగళవారం క్లీన్ స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మనందరం పరిశుభ్రంగా ఉంటేనే మనందరం ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ప్రజలందరూ కూడా తడి చెత్తకు పొడి చెత్తకు వేరువేరుగా ఏర్పాటు చేసుకోవాలని, ఎప్పటికప్పుడు డ్రైన్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. క్లీన్ స్వీప్ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావెళ్ల. హనుమంతరావు ,వనమాల. శ్రీను, బూత్ కన్వీనర్ ముళ్లగిరి. అచ్చయ్య, టిడిపి నాయకులు నక్క.భాస్కరరావు, బోడ. సుగుణరావు, నక్క.భూషణం, నక్క.వెంకటేశ్వరరావు, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నకుమార్, సచివాలయ సిబ్బంది బాలకృష్ణ, సానిటరీ వర్కర్లు పాల్గొన్నారు.

డిజిటల్ మహానాడుకు నగరం సిద్ధం

- 12 కేంద్రాల్లో ఏర్పాట్లు..
- నాయకులు... కార్యకర్తల సమన్వయంపై సమీక్ష

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "డిజిటల్ మహానాడు-2026" విజయవంతానికి రాజమహేంద్రవరం నగరం సిద్ధమవుతోంది. ఈ నెల 27, 28 తేదీల్లో జరగనున్న డిజిటల్ మహానాడుకు సంబంధించి తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జ్లు, పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి హాజరై మహానాడు నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా పార్టీ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడును ప్రతి కార్యకర్తకు చేరువ చేయాలనే లక్ష్యంతో నగరంలోని 12 ప్రాంతాల్లో ప్రత్యేక డిజిటల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ప్రసారం కానున్న మహానాడు కార్యక్రమాలను కార్యకర్తలు, అభిమానులు ప్రత్యక్షంగా వీక్షించేలా భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, సౌండ్ సిస్టమ్స్, ఇంటర్నెట్ సదుపాయాలు, తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్లస్టర్ వారీగా సమన్వయ బాధ్యతలు అప్పగించారు. అలాగే మహానాడు సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణ ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేలా సోషల్ మీడియా ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడు పార్టీ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.."ప్రతి కార్యకర్త ఈ మహానాడును తన ఇంటి కార్యక్రమంగా భావించి విజయవంతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ... "తెలుగు దేశం పార్టీ ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుంటూ ప్రజలకు మరింత చేరువవుతోందన్నారు. ఈ డిజిటల్ మహానాడు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు, గౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్ వర్రే శ్రీనివాసరావు, నాయకులు ఉప్పులూరి జానకీ రామయ్య, బుడ్డిగ రవి, శెట్టి జగదీష్, బంగారు నాగేశ్వరరావు, చొప్పెర్ల భద్రరావు, జవ్వాది మురళి, జవ్వాది విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రెవెన్యూ సేవల్లో ఆలసత్వం సహించేదిలేదు

అమలాపురం(మనసులోమాట) మే 26:

రెవెన్యూ సేవల్లో ఆలసత్వాన్ని ఏమాత్రం సహించేది లేదని. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ హెచ్చరించారు. రెవెన్యూ సేవలు కోరిన వారికి సకాలంలో న్యాయం చేయడమే మా ప్రాధాన్యతగా పనిచేయాలన్నారు.రీసర్వే పట్టాదారు పాస్ పుస్తకాలు, 22ఏ సమస్యల పరిష్కారం, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్ పురోగతిపై భూ పరిపాలన ముఖ్య కమిషనర్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. జయలక్ష్మి, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జిల్లా రెవెన్యూ అధికారులు ఆర్డీఓలతో సమీక్షిం చారు .జిల్లాలో సాగుతున్న పలు కీలక రెవెన్యూ కార్యక్రమాల పురోగతిని పరిశీలించి, ప్రజలకు వేగంగా సేవలందించేందుకు మార్గదర్శ కాలను ఆదేశాలను జారీ చేసినట్లు ఆయన వెల్లడిం చారు.రీసర్వే జిల్లాలో జరుగుతున్న ప్రతిష్టాత్మక భూ రీసర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. డ్రోన్ సర్వే పూర్తయిన గ్రామాల్లో ఓరి యంటేషన్, సరిహద్దుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎక్కడా ఎలాంటి లోపాలు లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన జరగాలని ఆదేశిం చారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ రీసర్వే తుది హక్కు పత్రాలముద్రణ , పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అర్హులైన ప్రతి రైతుకు భూ యజమానికి ఎలాంటి ఆలస్యం లేకుండా కొత్త పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్లను, ఆర్డీఓలను ఆదేశించారు.

22ఏ నిషేధిత జాబితా దరఖాస్తుల పరిష్కారం ప్రజల నుంచి వచ్చిన 22ఏ నిషేధిత భూముల జాబితా తొలగింపు దరఖాస్తులను, సమస్యలను చట్ట నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అత్యంత పారదర్శ కంగా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కారంచేసి రైతులకు మేలు చేకూర్చాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిట లైజేషన్పాత మాన్యు వల్ రెవెన్యూ రికార్డుల కంప్యూటరీకరణ డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలన్నారు. రికార్డుల డిజిటలైజేషన్ ద్వారా భూ వివాదాలు తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో ప్రజలకు ఆన్‌లైన్ సేవలు మరింత సులభతరం అవు తాయని పేర్కొన్నారు. ఎక్కడైనా రికార్డులలో తప్పులు ఉంటే వాటిని వెబ్‌ల్యాండ్ లో సరిదిద్దాలని సూచించారు.భూ పరిపాలన ముఖ్య కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాం గం అంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. రీసర్వే, 22ఏ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నిధి యాదేవి, డిఆర్ఓ సుబ్బారావు సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కే ప్రభాకర్, సెక్షన్స్ సూ పరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు
పీఎం రాహత్ అండ

- **ప్రజలకు అవగాహన కల్పించిన ప్రత్తిపాడు పోలీసులు**

ప్రత్తిపాడు (మనసులో మాట) మే 26

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రాహత్ స్కీమ్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ ఎదుట ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు సీఐ, ఎస్సైలు పాల్గొని పథకం విశేషాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఈ పథకం ద్వారా కాకినాడ జిల్లాలో 56 ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.1.5 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించబడతాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పథకం గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు సోషల్ మీడియా ద్వారా కూడా ప్రచారం చేపడుతున్నట్లు వెల్లడించారు. పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు.

కాకినాడ రూరల్ లో మహానాడు సన్నాహక సమావేశం

- **పక్కా ప్రణాళికతో క్లస్టర్ స్థాయి ఏర్పాట్లు**
- **సమిష్టి కృషితో మహానాడును విజయవంతం చేద్దాం**
- **రూరల్ నియోజకవర్గ ప్రత్యేక పరిశీలకులు గన్ని కృష్ణ**

కాకినాడ (మనసులో మాట) 26

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని చారిత్రాత్మక విజయం చేసే దిశగా కాకినాడ రూరల్ నాయకత్వం సన్నద్ధమైంది. కాకినాడ రూరల్ పరిధిలో జరగబోయే మహానాడు కార్యక్రమ నిర్వహణ, క్లస్టర్ వారీగా చేపట్టవలసిన ఏర్పాట్ల పై పర్యవేక్షించేందుకు ప్రత్యేక పరిశీలకులు గన్ని కృష్ణ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సన్నాహక సమావేశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయము లో నిర్వహించారు. ఈ కీలక సమావేశంలో గన్ని కృష్ణ మాట్లాడుతూ క్లస్టర్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పటిష్టమైన ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి క్లస్టర్ వారీగా ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుడిలా పనిచేసి ఈ కార్యక్రమాన్ని కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కోకో ఆర్డినేటర్ కటకశెట్టి ప్రభాకర్ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొన్నారు. వీరితో పాటు పార్టీ సీనియర్ నాయకులు కొల్లబత్తుల అప్పారావు మేక లక్ష్మణమూర్తి మట్టా ప్రకాష్ గౌడ్ సీతయ్యదొర , కాముజు నెహ్రూ కర్రి వెంకటరాజు, తాతపూడి రామ కృష్ణ , తదితర క్లస్టర్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. క్లస్టర్ వారీగా మహానాడు కార్యక్రమాన్ని పూర్తి సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన తక్షణ కార్యాచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు

వూటుకూరి ట్రస్ట్ సేవలు
అభినందనీయం

అమలాపురం(మనసులోమాట) మే26:

ప్రస్తుతం ఎండల తీవ్రత ప్రభావంతో ప్రజలు పడుతున్న ఇబ్బందుల నేపద్యంలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు కీ. శే. శ్రీవూటుకూరి వీరబ్రహ్మం, ధనలక్ష్మిల జ్ఞాపకార్థం "వూటుకూరి ట్రస్ట్" ఆధ్వర్యంలో ప్రజలకు దాహార్తి తీర్చడానికి మజ్జిగ, త్రాగునీరు అందిస్తున్నారు. అమలాపురం రూరల్, పాత బండారులంక వీరభద్ర స్వామి గుడి సెంటర్ వి.ఎస్. ఎమ్ షాపింగ్ మాల్ వద్ద కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత కొద్దిరోజులుగా తీవ్ర ఉష్ణోగ్రతల తో ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని, అందుకే సామాజిక బాధ్యత గా, సేవే లక్ష్యం గా ఈ చలివేంద్రం ఏర్పాటు చేశామని, ఎండ తీవ్రత తగ్గేంత వరకూ చలివేంద్రం నిరంతరం గా కొనసాగుతుందని ట్రస్ట్ చైర్మన్ , రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, మాజీ ఎం.పి. పి. వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వూటుకూరి కుటుంబ సభ్యులు, షాపింగు మాల్ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మిడివరం టీడీపీ పరిశీలకురాలిగా
సుంకర పావని నియామకం

కాకినాడ (మనసులో మాట) మే 26

తెలుగు దేశం పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ముమ్మిడివరం నియోజకవర్గ పార్టీ పరిశీలకురాలిగా మాజీ మేయర్ టీ డి పి రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర పావని తిరుమల కుమార్ ని నియమించింది. గతం లో తుని నియోజక పరిశీలకురాలిగా పని చేసిన సుంకర పావని నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి, నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయానికి ఆమె కృషి చేయనున్నారు. ఈ నియామకం పట్ల స్థానిక టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె సారథ్యంలో పార్టీ మరింత పుంజు కుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

డిజిటల్ మహానాడుకు అంతా సిద్ధం

కాజులూరు , మనసులో మాట,మే 26

కాజులూరు మండలంలో నిర్వహించనున్న డిజిటల్ మహానాడు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి తెలిపారు. మహానాడు విజయవంతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్త లు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కోలంక, గొల్లపాలెం, టీ. మామిడాడ గ్రామా ల్లో ఏర్పాటు చేస్తున్న మహానాడు వేదికలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేదికల వద్ద విద్యుత్, సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు, ఇంటర్నెట్ సదుపా యాలు, కార్యకర్తలకు కూర్చునే ఏర్పాట్లు తదితర అంశాలను నాయకులు సమీక్షించారు. డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడును పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసు కున్నాయని, ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని నారాయణమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ భవి ష్యత్ కార్యాచరణపై మహానాడులో చర్చలు జరగనున్నాయని చెప్పారు.

మహిళల్లో రక్తహీనత అధికం

కాకినాడ (మనసులో మాట) మే 26

రక్తహీనత మహిళల్లో అధికమని దానివలన తరచూ తలనొ ప్పి, నీరసం, త్వరగా అలసిపోవడం జరుగుతుందని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం. వరలక్ష్మి తెలిపారు. రమణయ్యపేట రాయుడుపాలెం అంగన్వాడి కేంద్రంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ప్రతిరోజు ఐరన్ లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు . బీన్స్, ఆకు కూరలు ,పచ్చని కూరగాయలు, సోయా, డ్రై ఫ్రూట్స్ తదితర పదార్థాలలో ఐరన్ అధికంగా లభిస్తుందని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ , బు ద్ధరాజు సత్యనారాయణ రాజు, అంగన్వాడీ కార్యకర్త పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలులో ఆటో కార్మికులు ధర్నా

నిడదవోలు (మనసులో మాట) మే 26

పెట్రోలు డీజిల్ ధరలు తగ్గించాలని నిడదవోలులో ఆటో కార్మి కులు ధర్నా నిర్వహించారు. ఐఎఫ్టియు రాష్ట్ర కమిటీ సభ్యులు ఈమని గ్రీష్మ కుమార్ మాట్లాడుతూ పది రోజుల్లో నాలుగు సార్లు పెంచి ఇంధన ధరలు ఆటో కార్మికుల జీవనోపాధిని దె బ్బతీసే అన్నారు. ఉచిత బస్సు పథకంతో ఇప్పటికే అర్ధకలితో ఉన్న కార్మికులను పెరిగిన ధరలు రోడ్డున పడేశాయని తక్షణ మే డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో కార్మికులు, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1న సీఎం చంద్రబాబు తుని రాక...!

- **సీఎం పర్యటన ఏర్పాట్ల పై అధికారులు పార్టీ ప్రతినిధులతో యనమల సమీక్ష**

తుని (మనసులో మాట) మే 26

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు జూన్ 1వ తేదీన వచ్చే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం, కూటమి నాయకులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి పెట్టారు.ఈనేధ్యంలో కాకినాడ జిల్లాలో సీఎం పర్య టనా షెడ్యూల్ ఖరారు అయ్యే సూచనలు ఉన్నాయి. అధికార పార్టీ వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు జూన్ 1వ తేదీన తుని నియోజకవర్గానికి రానున్నారు.సీఎం పర్యటన తుని మండలం, చామ వరంలో నిర్వహించేందుకు సన్నాహాలు చేయాలని పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే యనమల దివ్య పార్టీ యం త్రాంగంతో పాటు అధికార వర్గాలను ఆదేశించారు. కాకినాడ జిల్లా తేటగుంట క్యాంప్ కార్యాలయంలో మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు టీడీపీ శ్రేణులు,పోలీసు అధికారులతో సమావేశ మైయ్యారు.రెండు రోజులు పాటు మహానాడు కొన సాగుతున్నందున జూన్ 1వ తేదీన సీఎం పర్యటన షెడ్యూల్ ఖరారైతే కాలవ్యవధి తక్కువ ఉంటుంది. అందుచేతనే సీఎం పర్యటనపై యనమల ముంద స్తుగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

సీఎం పర్యటన ఖరారైతే తుని మండలం చామవరం ప్రజాదర్బార్ నిర్వహణ,పెన్షన్ల పంపిణి అనంతరం పార్టీ క్యాడర్ తో సమావే శాలు నిర్వహించాల్సి ఉంటుందని ఇందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ నిర్ధేశించుకోవాలని యనమల ఆదేశించారు.హెలిపాడ్ స్థలాన్ని పెద్దా పురం డీఎస్పీ తిలక్,సర్కిల్ ఇన్స్పెక్టర్లు గీతా రా మకృష్ణ, చెన్నకేశవరావు, రూరల్ ఎస్సై కృష్ణమా చార్యులు పరిశీలించారు. యనమల నేతలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బా యి,యినుగంటి సత్యనారాయణ, మోతుకూరి వెంకటేష్,మల్ల గణేష్ ,గాడి రాజబాబు, అంకం రెడ్డి రమేష్,పోతల సూరిబాబు, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, దంతులూరి చిరంజీవి రా జు,పెంటకోట భాస్కర్ సత్యనారాయణ,చొక్కా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రఘుపతి వెంకట రత్నం నాయుడు

వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

కాకినాడ (మనసులో మాట) మే 26

విద్యావేత్త, ప్రముఖ సంఘ సంస్కర్త రఘుపతి వెంకటర త్నం నాయుడు 87వ వర్ధంతి సందర్భంగా ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. మం గళవారం ఉదయం జిల్లా క్రీడా మైదానం వద్ద గల రఘుపతి వెంకటరత్నం నాయుడు విగ్రహం వద్ద ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కన్వీనర్ ఎన్. గోవిందరాజులు అధ్యక్షతన జరిగిన కా ర్యక్రమంలో ముందుగా మాజీ ఎంపీపీ వాసిరెడ్డి ఏసుదాసు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి, అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, యు.టి.ఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. ప్రభాకర్ వర్మ, కె. సత్తిరాజులు వెంకటరత్నం నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మచిలీపట్నం లో జన్మించిన వెంకట రత్నం నాయుడు కాకినాడ పి.ఆర్ కళాశాల ప్రిన్సిపల్ గా తొలిసారి మహిళలకు ప్రవేశం కల్పించి చరిత్ర సృష్టించా రని తెలిపారు. అనాథ పిల్లలను చేరదీసి విద్యాబుద్ధులు నే ర్పించిన మహనీయుడన్నారు. మద్రాస్ యూనివర్సిటీ తొలి తెలుగు వైస్ ఛాన్సలర్ గా పనిచేశారని తెలిపారు. రఘుపతి వెంకటరత్నం నాయుడు స్ఫూర్తిని నేటి తరంలో కొనసాగిం చడానికి ఆర్.వి.ఎన్. స్టడీ సర్కిల్ కృషి చేయడం అభినంద నీ యమన్నారు.ఈ కార్యక్రమంలో బసవ ప్రభాకర్ రావు, రంగ నాయకులు, చిట్టిబాబు, ప్రసాద్, యు.టి.ఎఫ్ నాయకులు సిహెచ్. వి. రమణ, ఆర్. జయ ప్రకాష్. సిహెచ్ ఆశీర్వాదం, రిటైర్డ్ టీచర్స్ జోగా అప్పారావు అర్జునరావు, సి.ఐ.టి.యు నాయకులు మలక వెంకటరమణ , మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ద్వారానే మానసిక ప్రశాంతత

మండపేట (మనసులో మాట) మే 26

ధ్యానం ద్వారానే మానసిక ప్రశాంతత కు లభిస్తుందని మండపేట పురపాలక సంఘం మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. మండపేట శ్రీ జనార్ధన అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయం రథం ఆలయంలో ధ్యాన భీమఖండం ని ర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ నల్లమిల్లి విజయ భాస్కర్ రెడ్డి, బోనగిరి సుధ లు మాట్లాడుతూ.. ద్రా క్షారామ భీమేశ్వర స్వామి వారి ఆలయం చుట్టూ 108 నక్షత్ర పాద శివాలయాలు ఉన్నాయన్నారు. ఈ 108 నక్షత్ర పాద శి వాలయాల ప్రాంతాన్ని భీమఖండం అని పిలుస్తారన్నారు. పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూమెంట్ అధ్యక్షులు పత్రీజీ ఈ 108 గ్రామాలలోనూ ప్రతి ఒక్కరికి ధ్యానం తెలియాలని అన్ని గ్రామాల్లోనూ పిరమిడ్ ధ్యాన మందిరాలు రావాలన్న సంకల్పంతో ఈ ప్రాంతాన్ని ధ్యాన భీమ ఖండంగా నామకరణం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నక్షత్ర పాద శివాలయాని కి ధ్యానులందరూ పాల్గొని సామూహిక ధ్యానం చేసుకుని తరువాత ఆ గ్రామంలోకి ప్రతి ఇంటికి వెళ్లి వారికి ధ్యాన పరిచయం చేసి ధ్యానం వల్ల ప్రయోజనాలను తెలియ జేస్తారన్నారు. వారితో ధ్యానం చేయించి, శివాలయంలో రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు జరిగే ధ్యాన శిక్షణ కార్యక్రమానికి ఆహ్వానం పలుకు తారని పేర్కొన్నారు. ఆశక్తి తో శివాల యానికి విచ్చేసిన గ్రామస్తులకు ధ్యాన విశిష్టతను తెలిపి వారితో ధ్యానం చేయి స్తారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ధ్యాన భీమఖండం సభ్యులు 58 మంది మండపేట లోని రథం ఆలయం వద్ద గల బాలత్రిపుర సమేత అగస్త్యేశ్వర ఆలయాని కి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్స్ నల్లమిల్లి విజయ భాస్కర్ రెడ్డి, బోనగిరి సుధా మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణిలు ముఖ్య అతిథులు గా విచ్చేశారు. మండపేట చుట్టుపక్కల గ్రామాల నుంచి 200 మందికి పైగా ధ్యానులు విచ్చేసి మండపేటలోని ప్రతి ఇంటికి ప్రతి షాప్ కి వెళ్లి ధ్యాన విశిష్టతను తెలియజేశారు. కర పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ధ్యాన సభలో విజయభాస్కర్ రెడ్డి సుధారాణి, ధ్యాన భీమ ఖండం అధ్యక్షులు ఏఎంపి రామారావు ధ్యాన అనుభవాలను భీమఖండ సభ్యులకు చేసే ధ్యాన కార్యక్రమాలను కొనియాడారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్మలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

జిల్లాను పారిశ్రామిక అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి లక్ష్యాలను అధిగమించాలి

ఏలూరు, మే 26(మనసులో మాట)

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశంలో సంబంధిత శాఖలు అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి జిల్లాలో పరిశ్రమలు ప్రగతిని, పెండింగ్లో ఉన్నవి, భవిష్యత్తు కార్యాచరణను మండలాలు, శాఖలు వారీగా సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు ఎక్కువగా స్థాపించుటకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లక్ష్యాలను పూర్తిచెయ్యాలని ఆదేశించారు. గిరిజన తండాల్లో యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెంచి గిరిజన కుటుంబాలకు వెలుగులు నింపాలన్నారు. ఐటిడిఏ గిరిజన ఉత్పత్తులు నాణ్యతను మరింత పెంచి, అందమైన ప్యాకింగులు, రవాణా, మార్కెటు సౌకర్యం కల్పించి గిరిజనకుటుంబాలు ఆర్థికంగా బలోపేతం చెయ్యాలని అన్నారు. భాగస్వామ్య సదస్సులో ఏలూరు జిల్లాలో పది పరిశ్రమలు ప్రగతిని మండలాలు వారీగా సమీక్షించారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ 168 కాగా 102 గ్రౌండింగు అగుటపట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ మిగతా 66 బ్యాంకు రుణాలను ఇప్పించి, ఈనెల చివరినాటికి ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు నూటికినూరు శాతం

లక్ష్యాలను పూర్తి చెయ్యాలని ఆదేశించారు. 2026 27 ఆర్థిక సంవత్సరానికి 130 ఫుడ్ ప్రాసెసింగు యూనిట్లు టార్గెట్ కాగా, ఇదేస్ఫూర్తితో లక్ష్యాలను అధిగమించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీనియోజక వర్గానికి ఇండస్ట్రియల్ పార్కులు చింతలపూడి నియోజకవర్గం ప్రారంభోత్సవానికి సిద్ధం చెయ్యాలని, ఏలూరు నియోజకవర్గం రెండు నెలలోనూ, కైకలూరు, పోలవరం నియోజక వర్గంలో మూడు నెలల్లో పూర్తి చెయ్యాలని ఆదేశించారు. మిగిలిన నూజివీడు, దెందులూరు, ఉంగుటూరు నియోజక వర్గాల్లో ఈ నెల చివరినాటికి శంకుస్థాపనలకు సిద్ధం చెయ్యాలని అన్నారు. నిరుద్యోగ యువతకు పరిశ్రమలు స్థాపనకు అవగాహన కల్పించి, సింగిల్ విండో పథకం ద్వారా త్వరితగతిన అనుమతులు జారీ చెయ్యాలన్నారు. పరిశ్రమలు రాయితీపై సమీక్షించి సన్న, చిన్న, యంయస్ యంఇ పరిశ్రమలు పెట్టుబడి రాయితీ 13 యూనిట్లకు రూ 19.12 కోట్లు, స్టాంపు డ్యూటీ సబ్సిడీ రెండు యూనిట్లకు రూ 7.50 లక్షలు, మంజూరు చేసామని తెలిపారు. రాంప్ ప్రోగ్రాం నందు ఇచ్చిన టార్గెట్స్ జూన్ నెలాఖరు లోగా పూర్తిచెయ్యాలని, అలాగే సెర్ప్, మెప్మా డిపార్ట్మెంట్స్ తో కలిసి ఇంటల్లుక్టుల్ ప్రాపర్టీ రైట్స్ ప్రోగ్రాంని నిర్వహించామని అన్నారు. జెడ్ ఏజెన్సీని త్వరగా టార్గెట్ కంప్లీట్ చేసేలా చూడాలని అని రాంప్ నోడల్ ఆఫీసరు యన్.జితేంద్ర బాబుని జిల్లా కలెక్టరు ఆదేశించారు. రూ 20 లక్షలు వ్యయంతో పచ్చి కొబ్బరి బొండాలతో పీచుపరిశ్రమ యూనిట్ స్థాపనకు ఏలూరు రూరల్ మండలంలో గాని పెదపాడు మండలంలో గాని 50 సెంట్లు భూసేకరణ చెయ్యాలని అన్నారు. యూనిట్ స్థాపనకు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులను గుర్తించాలని డిఆర్డిఏ పిడిని జిల్లా కలెక్టరు ఆదేశించారు.

ప్రొఫెసర్ నాగేశ్వర్ రావుకు నోటీసులు ఇవ్వనున్న ఆంధ్రప్రదేశ్ పోలీసులు..!

కాకినాడ (మనసులో మాట) మే 26

ఇప్పటికే ఆయనపై కేసు నమోదు చేసిన కాకినాడ ఇంద్రపాలెం పోలీసులు తెలిపారు. ఇటీవల ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి.జగన్ విషయంలో జనసేన అగ్ర నేతలు పవన్ కళ్యాణ్ నాదెండ్ల మనోహర్ కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా పై ఒత్తిడి తీసుకువస్తున్నారని ఇన్స్టా ఫ్రెండ్..లాంగ్ టర్మ్ ఫ్రెండ్ అంటూ అమిత్ షా వాళ్ళకి చెప్పినట్లు నాగేశ్వర్ ఓ ప్రైవేట్ మీడియా చర్చలో సంచలన విషయాలు చెప్పారు. దీనిపై మండి పడిన జనసేన పార్టీ నేతలు శ్రేణులు నాగేశ్వర్ పై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు.నాగేశ్వర్ పై పోలీసులకు కూడా ఫిర్యాదు చేశారు. సిరంగు శ్రీనివాస్ రావు అనే జనసేన నాయకుడు ఫిర్యాదు చేయడంతో కాకినాడ పరిధిలోని ఇంద్రపాలెం పీఎస్ లో పలు సెక్షన్ల కింద నాగేశ్వర్ పై కేసులు నమోదయ్యాయి.నాగేశ్వర్ జనసేన నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగింది..అయితే అకస్మాత్తుగా నాగేశ్వర్ మాటమార్చారు.. తనకు విశ్వసనీయవర్గాలద్వారా వచ్చిన సమాచారం తప్పని తెలిసిందని బేషరతుగా పవన్ నాదెండ్లను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకుంటున్నాని వారికి క్షమాపణ చెబుతున్నానని మరో టీవీ చర్చలో ప్రకటించారు.తాజాగా నిన్న రాత్రి కూడా తన ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఇదేప్రకటనచేశారు.నేనునావ్యాఖ్యలుఉపసంహరించుకున్నాననిదీనిపై సానుకూలంగా స్పందించిన జనసేన పార్టీ నాయకత్వం కూడా వివాదానికి ముగింపు పలికిందని ఇరువైపుల నుండి సమస్యకు ముగింపు పలికామని ఆయన ట్విట్టర్ లో ప్రకటించారు.అయితే ఏపీ పోలీసులు ఇప్పటికే ఆ విషయంలో కేసులు నమోదు చేసారు కాబట్టి ఆయనను విచారించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.మంగళవారం ఆయనకు హైదరాబాద్ మణికొండలోని ఆయన నివాసానికి వెళ్లి ఏపీ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నట్లుతెలిసింది.

ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- **అదనపు కమిసనర్ కే.టీ.సుధాకర్**

కాకినాడ (మనసులో మాట) మే 26

కాకినాడ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ సేవలను నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ మంగళవారం పరిశీలించారు. నగరం లోని డైరీ ఫారం సెంటర్ వద్ద ఉన్న అన్న క్యాంటిన్‌ను ఆయన సందర్శించి అక్కడి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంటిన్‌లో టిఫిన్ చేస్తున్న ప్రజలను అదనపు కమిషనర్ స్వయంగా పలకరించి, వారికి అందుతున్న ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు క్యాంటిన్ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు, తక్కువ ధరకే మంచి నాణ్యత గల ఆహారం అందు తుండటం ఆనందంగా ఉందని తెలిపారు. అనంతరం అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచే ఉద్దేశంతో అన్న క్యాంటిన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. కేవలం ఐదు రూపాయలకే నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించడం ద్వారా అనేక మంది ప్రజలకు ఉపయోగం కలుగు తోందని చెప్పారు. అలాగే అన్న క్యాంటిన్‌ల నిర్వహణ పై ప్రభుత్వం ఎప్పటి కప్పుడు ప్రజల నుండి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తోందని, వచ్చిన సూచనల ఆధారంగా సేవలను మరింత మెరుగు పరచేందుకు చర్యలు తీసుకుంటోందని ఆయన వివరించారు. క్యాంటిన్‌లలో పరిశుభ్రత, ఆహార నాణ్యత, సమయ పాలన వంటి అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి సూచించారు.

ప్రభుత్వ పాఠశాలలో నూటికి నూరు శాతం ఎన్రోల్మెంట్ పెంచే విధంగా అందరూ కృషి చేయాలి

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

రంపచోడవరం, మనసులో మాట మే, 26 :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ 100 శాతం పెంచడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో జిల్లాలోని ఏటిడబ్ల్యూఓ తో, ప్రధానోపాధ్యాయులతో,మండల విద్యాశాఖ అధికారులతో,జిల్లా విద్యాశాఖ అధికారితో,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో, ఏజెన్సీ విద్యాశాఖ అధికారితో బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలలో జాయిన్ చేసే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం విద్యార్థుల నమోదును సాధించాలనీ ఆయన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయాలనీ ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును ఎన్రోల్మెంట్ పెంచడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన అన్నారు.బడి వయసు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించేలా ఉపాధ్యాయులు

ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఇంటింటి సర్వే ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది గ్రామాల్లో,వార్డుల్లో ఇంటింటికీ తిరిగి సర్వే చేపట్టాలనీ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలనీ ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మలు, మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు వివరించాలనీ అదేవిదంగా హెచ్ఎంలు,ఏటిడబ్ల్యూఓ,ఉపాధ్యాయులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతీ పాఠశాలలో వంద నమోదు 100 శాతం ఎన్రోల్మెంట్ చెయ్యాలని ఆయన అన్నారు. జూన్ 5వ తారీఖున గ్రీన్ ఛానల్ ప్రోగ్రాం ప్రారంభించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి పాఠశాలలో పర్యావరణాన్ని పెంచే విధంగా మొక్కలు పెంచే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో పొడి చెత్త తడి చెత్త వేరువేరు ఏర్పాటుచేసి అక్కడ తయారైన ఎరువులను అదేవిధంగా ఆరో ప్లాంట్ ద్వారా వచ్చిన నీటిని ఆశ్రమ పాఠశాలల ప్రాంగణాలలో కూరగాయలు వివిధ రకాలైన మొక్కలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బడి పిలుస్తుంది ప్రోగ్రాంలో భాగంగా అంగన్వాడి కేంద్రాలలోని ఐదు సంవత్సరాల పైబడిన బాలబాలికలను దగ్గర్లో ఉన్న పాఠశాలలో జాయినింగ్ చేయాలని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండి ప్రకృతిని ప్రేమించడం, మొక్కలను నాటడం అలవాటు చేసుకునే విధంగా సంబంధిత ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. సత్యనారాయణమూర్తి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జల్లి శంభుడు, కృష్ణమోహన్,అక్షరాంధ్ర నోడల్ అధికారి వాసంశెట్టి త్రిమూర్తులు, అక్షరాంధ్ర సూపర్వైజర్ పి.సత్య ప్రసాద్, మండల విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల

పంపిణీలోనూరు శాతం లక్ష్యాలను సాధించాం

ఏలూరు, మే, 26(మనసులో మాట)

ఏలూరు జిల్లాలో 22ఏ భూ సమస్యల కింద అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి కి తెలిపారు. రాష్ట్ర సచివాలయం నుండి 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, రెవిన్యూ రికార్డుల డిజిటలైజేషన్, ఐవిఆర్ఎస్ సర్వే , తదితర అంశాలపై సిసిఎల్ఏ జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, రెవిన్యూ అధికారులతో మంగళవారం జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ 22ఏ భూ సమస్యల పరిష్కారంలో నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూములకు సంబంధించి ఉన్న మార్గదర్శకాలను, కాలానుగుణంగా జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలను పరిష్కరించాలన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి మే నెలలో నిర్దేశించిన మేర పంపిణీ చేయాలనీ, జూన్, నెలలో పంపిణీ చేయవలసిన పట్టాదార్ పాస్ పుస్తకాలకు సంబంధించి రైతుల వివరాలు, విస్తీర్ణం, తదితర అంశాలపై సమాచారం సిద్ధం చేసుకుని, పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రచురణకు ముందు వివరాలను సరిచూసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో 7701 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ లక్ష్యానికి గాను, 7701 కు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేసి నూరు శాతం లక్ష్యాలను సాధించామన్నారు. 22ఏ భూ సమస్యలకు సంబంధించి 341 దరఖాస్తులు అందాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి 75 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, నిబంధనల మేరకు లేని 75 దరఖాస్తులను తిరస్కరించామని, 191 పెండింగ్ లో ఉన్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న ధరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

కాతేరు వద్ద అక్రమ డ్రెడ్జింగ్‌పై ఉక్కుపాదం..

- రెండు బోట్లు సీజ్
- బ్రిడ్జి సమీపంలో ఇసుక తవ్వకాలపై హెచ్చరిక..
- డ్రెడ్జింగ్ పడవలు స్వాధీనం
- జిల్లా గనులు, భూగర్భ అధికారి డీ ఫణిభూషణ్ రెడ్డి

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

కాతేరు సమీపంలో రెండు డ్రెడ్జింగ్ పడవలను సంబంధిత అధికారులు సీజ్ చేశారు. గనులు, భూగర్భ శాఖ, రెవెన్యూ శాఖ, నీటిపారుదల శాఖ అధికారుల సంయుక్త బృందం మంగళవారం నిర్వహించిన తనిఖీలలో కాతేరు సమీపంలో అక్రమంగా నిలిపి ఉంచిన రెండు డ్రెడ్జింగ్ పడవలను సీజ్ చేసినట్లు జిల్లా గనులు, భూగర్భ అధికారి డీ ఫణిభూషణ్ రెడ్డి తెలిపారు. గామన్ బ్రిడ్జి నుండి అప్‌స్ట్రీమ్ వైపున సుమారు 1.5 కిలోమీటర్ల దూరంలో, చైనేజ్ కి.మీ. 15.00 వద్ద గండిపోసమ్మ దేవాలయం సమీపంలో

రెండు డ్రెడ్జింగ్ బోట్లు గుర్తించబడినట్లు తెలిపారు. వాటిలో ఒక బోటు "దుర్గా వారాహి"గా గుర్తించబడింది. విచారణలో ఆ పడవల యజమాని పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం వెల్పూరు గ్రామానికి చెందిన కర్రి వెంకట రత్నం అని, బోట్ల నిర్వహణ బాధ్యతలు పీ గన్నవరం నివాసి కే గంగాజలం నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

నూతన ఇసుక విధానం2024 నిబంధనలకు విరుద్ధంగా డ్రెడ్జింగ్ బోట్లు నిలిపి ఉంచినందున రెండు పడవలను సీజ్ చేసినట్లు తెలిపారు. పర్యావరణ మార్గదర్శకాలు, సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం ఇసుక తవ్వకాల కోసం డ్రెడ్జింగ్ బోట్ల వినియోగం నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుందన్నారు. సీజ్ చేసిన పడవలను తదుపరి చర్యల నిమిత్తం నీటిపారుదల శాఖ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. అలాగే బ్రిడ్జిలకు ఇరు వైపులా 500 మీటర్ల పరిధిలో ఎటువంటి ఇసుక తవ్వకాలు నిర్వహించినా కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జిల్లా గనులు, భూగర్భ శాఖ కార్యాలయ సాంకేతిక సిబ్బంది జి విఘ్నేశ్వరుడు (అసిస్టెంట్ జియోలాజిస్ట్), పీఎన్వీఎల్ శైలజ (టెక్నికల్ అసిస్టెంట్), కే మనీషా (టెక్నికల్ అసిస్టెంట్), రెవెన్యూ శాఖకు చెందిన ఎం లక్ష్మణరావు (గ్రామ రెవెన్యూ అధికారి), అలాగే ఇరిగేషన్ శాఖ ఐసీ అసిస్టెంట్ పాల్గొన్నారు.

నియోజకవర్గంలో క్లస్టర్ మహానాడు వేడుకలకు సర్వం సిద్ధం

తుని (మనసులో మాట) మే 26

ఈ నెల 27,28 న మహానాడు క్లస్టర్ లవారిగా నిర్వహించే విధంగా కేంద్ర పార్టీ ఆదేశించింది. క్లస్టర్ ఇన్చార్జ్ లు, యూనిట్ ఇన్చార్జ్ లు, బూత్ కమిటీ ఇన్చార్జ్ లు మహానాడుకి వారి యొక్క క్లస్టర్ పరిధిలోలోని కుటుంబ సాధికార సారథి అందరూ పాల్గొంటారు , ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే యనమల దివ్య ప్రతి క్లస్టర్ కు సంబంధించి మహానాడు ప్రాంగణంలో 27 వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు పార్టీ జెండా ఆవిష్కరణ మరియు స్వర్గీయ ఎన్టీఆర్ కు నివాళితో కార్యక్రమం ప్రారంభమవుతుంది. క్లస్టర్.1 పిఎన్ఆర్ ఏసి ఫంక్షన్ హాలు, కాకరాపల్లి, క్లస్టర్.2 సూరపురాజుపేట చెరుకు కాటా, క్లస్టర్ 3, ఎన్ సూరవరం అబ్బాయిగారి పామాయిల్ తోట, క్లస్టర్.4 అతిథి ఫంక్షన్ హాలు తుని శివారు, క్లస్టర్.5 క్యాంప్ కార్యాలయం తేటగుంట, క్లస్టర్.6 మర్చంట్ అసోసియేషన్ భవనం తుని, క్లస్టర్.7 మర్చంట్ అసోసియేషన్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ తుని, క్లస్టర్.8 చోడిపల్లి పేట, క్లస్టర్.9 గొల్లముసలయ్యపేట తాటిపర్తి శ్రీనుగారి తోట, క్లస్టర్.10 శృంగవృక్షం దూలం అప్పారావు గారి కొబ్బరితోట మహానాడు వేడుకలు జరుగుతాయి. కోటనందూరు మండలం లో క్లస్టర్.1 పి ఎన్ ఆర్ ఏసీ కళ్యాణ మండపంలో క్లస్టర్.2 ఎన్ఆర్ పేట లో జరిగే మహానాడు వేడుకల ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ నాయకులు గాడి రాజబాబు, పోతల సూరిబాబు, అంకంరెడ్డి రమేష్, పెనుముచ్చు నాగేశ్వరరావు, పెంటకోట భాస్కర్ సత్యనారాయణ, డాక్టర్ వెలగా వెంకట కృష్ణారావు, దంతులూరి చిరంజీవి రాజు, అంకంరెడ్డి బుల్లిబాబు,

వాసం నాగేశ్వరరావు, బోడపాటి సత్యనారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, కొరుప్రోలు రఘునాథ్, అంకంరెడ్డి గోపి, పెనుముచ్చు నర్సింగరావు, సామినీడి కృష్ణార్జున, కడితి చిన్న నూకరాజు, పల్లా వెంకట్ కిషోర్ తదితరులు పర్యవేక్షించారు.

అక్షరాస్యుల జిల్లాగా తీర్చిదిద్దుదాం

- **జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

రంపచోడవరం మనసులో మాట,మే 26 :-

పోలవరం జిల్లాలోని 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల అందర్నీ అక్షరాసులుగా తీర్చిదిద్దే విధంగా ఎక్కడికి అక్కడ తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో మండల విద్యాశాఖ అధికారులతో, ప్రధానోపాధ్యాయులతో,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో,గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తో పోలవరం జిల్లాలోని 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దే విధంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో అడల్ట్ ఎడ్యుకేషన్ ద్వారా దేవిపట్టణం, గంగవరం, మారేడుమిల్లి, యాటపాక, కూనవరం, వీఆర్ పురం మండలాల్లో 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు మధ్య వయసుగల వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దే విధంగా వాలంటరీలు గుర్తించాలని ఆయన అన్నారు. గత సంవత్సరం 41875 మందిని అక్షరాస్యులుగా అక్షరాంధ్ర ద్వారా నిరాక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దడం జరిగిందని అదేవిధంగా ఈ సంవత్సరం సుమారు 30 వేల మందిని అక్షరాసులుగా తీర్చిదిద్దే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. సమాజ ప్రగతికి, జిల్లా సమగ్ర అభివృద్ధికి అక్షరాస్యత అత్యంత కీలకమని ఆయన అన్నారు.

జిల్లాలో వయోజన విద్య (అడల్ట్ ఎడ్యుకేషన్) కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. చదువుకోవడానికి వయస్సుతో సంబంధం లేదని, గతంలో వివిధ కారణాల వల్ల విద్యకు దూరమైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. వయోజన విద్య ద్వారా మహిళలు మరింత స్వయంసమృద్ధి సాధించగలరని తమ పిల్లల చదువులను మెరుగ్గా పర్యవేక్షించగలరని ఆయన అన్నారు.పగటిపూట పనులకు వెళ్లే వారి సౌకర్యార్థం సాయంత్రం వేళల్లో ఈ ప్రత్యేక తరగతులను నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన తెలిపారు. "అక్షరాస్యత అనేది కేవలం సంతకం పెట్టడం మాత్రమే కాదు అది ఒక వ్యక్తి యొక్క ఆత్మవిశ్వాసాన్ని, సామాజిక చైతన్యాన్ని పెంచుతుంది. జిల్లాలోని చదువురాని వయోజనులందరినీ అక్షరాస్యులుగా మార్చే కార్యక్రమానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలనీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.శ్రీరామమూర్తి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య,సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎం. సత్యనారాయణమూర్తి, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు,సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారులు జల్లి శంభుడు, కృష్ణమోహన్,అక్షరాంధ్ర నోడల్ అధికారి వాసంశెట్టి త్రిమూర్తులు, అక్షరాంధ్ర సూపర్వైజర్ పి.సత్య ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లను పరిరక్షించుకోవడంలో అప్రమత్తంగా ఉండాలి

- వైయస్ఆర్‌సీపీ దిశా నిర్దేశం
- వైయస్ఆర్‌సీపీ బూత్ ఏజెంట్ల విస్తృత శిక్షణలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- ముఖ్య అతిథిగా పాల్గొన్న వైయస్ఆర్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ
- పోటెత్తిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు

అనపర్తి (మనసులో మాట) మే 26:

అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు, రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులతో నిర్వహించిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)' శిక్షణా కార్యక్రమం మంగళవారం బలభద్రపురం లోని ఎం ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది. ఈ సమావేశానికి అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా హాజరయ్యారు. ఈ సమావేశంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఇతర పార్టీలు ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఓటర్ల చేర్పులు, తొలగింపులలో ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే, తక్షణమే వాటిని నిబంధనల ప్రకారం లేఖ రూపంలో సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు బి ఎల్ ఓ లకు అందజేసి, ప్రజా స్వామ్య పారదర్శకతను కాపాడాలని దిశానిర్దేశం చేశారు. తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు లభించేలా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.

అనర్హులు లేదా రెండోసారి నమోదైన ఓట్లను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటి తొలగింపు ప్రక్రియను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వైయస్ఆర్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, జాబితా పూర్తి పారదర్శకంగా ఉండేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రతినిధులు ఓటర్ల జాబితా సవరణలోని మెళకువలను ఏజెంట్లకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. బూత్ స్థాయి ఏజెంట్లకు స్థానిక గ్రామ, మండల స్థాయి నాయకులు ఏ విధంగా సహకరించాలనే దానిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు నాయకులు దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాజమండ్రి పార్లమెంట్ పరిశీలకులు, మాజీ శాసనసభ్యులు తిప్పల గురుమూర్తిరెడ్డి, రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ గూడూరు శ్రీనివాస్, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ పరిశీలకులు గుబ్బల తులసి రామ్ కుమార్, రాజానగరం నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ పరిశీలకులు తోట రామకృష్ణ, వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రాజమండ్రి సిటీ మరియు గోపాలపురం నియోజకవర్గాల పరిశీలకులు అద్దంకి ముక్తేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వైయస్ఆర్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), టాస్క్ ఫోర్స్ ప్రతినిధులు వాసంశెట్టి పరమేశ్వరరావు, కృష్ణప్రియ, గుల్లా ఏడుకొండలు, నాగరాజ్ కుమార్ గౌడ్, రాష్ట్ర బూత్ కమిటీల విభాగం కార్యదర్శి బొడ్డు ముత్యాలరావుతో పాటు రంగంపేట మండలం ఇంచార్జ్, అనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ మోహన్ బాలకృష్ణారెడ్డి, నాలుగు మండలాల పార్టీ కన్వీనర్లు, బూత్ కమిటీల అధ్యక్షులు, నియోజకవర్గ పరిధిలోని భారీ సంఖ్యలో బూత్ లెవెల్ ఏజెంట్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎబోలా వ్యాధిపై అవగాహన కార్యక్రమం

రంపచోడవరం మనసులో మాట మే 26

పోలవరం జిల్లా అడ్డతీగల సామజిక ఆరోగ్య కేంద్రం నందు ఎబోలా పై అవగాహనా కార్యక్రమం డాక్టర్ పి. మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. వివరాలు.. ఆఫ్రికాలో ఎబోలా మహమ్మారి పెరుగుదలను ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. దీని ప్రధాన లక్షణాలు ఎబోలా సోకిన రోగులలో 1.ఆకస్మికంగా తీవ్రమైన జ్వరం మరియు నీరసం,కండరాల నొప్పులు, తీవ్రమైన తలనొప్పి, గొంతు నొప్పి,వాంతులు, విరేచనాలు మరియు పొత్తికడుపు నొప్పి,వ్యాధి ముదిరితే అంతర్గత మరియు బాహ్య రక్తస్రావం (చిగుళ్లు, మలం ద్వారా రక్తం రావడం)వ్యాప్తి చెందే విధానం అని,ఇది గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కాదు.సోకిన వ్యక్తుల రక్తం, లాలాజలం, మూత్రం, లేదా ఇతర శరీర ద్రవాలను నేరుగా తాకడం ద్వారా మాత్రమే ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుంది అని మెడికల్ సూపరిటెండెంట్ మహేష్ రెడ్డి అన్నారు. భారత్‌లో ముందస్తు చర్యలు కేంద్ర ప్రభుత్వం అప్రమత్తత: కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి దేశవ్యాప్తంగా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. భారతదేశంలో ఇప్పటివరకు ఒక్క ఎబోలా కేసు కూడా నమోదు కాలేదు అని స్పష్టం చేశారు అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షా నిర్వహిస్తున్నదని అని కౌన్సిలర్ నారే వాసు అన్నారు.. అలాగే ఎయిర్‌పోర్టులలో హై అలర్ట్ ప్రకటించారు అని ఢిల్లీ, ముంబైతో పాటు ఆఫ్రికా ప్రయాణికులు వచ్చే అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలలో కఠినమైన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు అని అన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో ఏపీ ప్రభుత్వం కూడా గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రత్యేక నిఘా పెట్టింది అని అనుమానిత లక్షణాలు ఉన్నవారిని క్వారంటైన్ చేయడానికి ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను సిద్ధం చేసింది అని వాసు అన్నారు. అలాగే వడదెబ్బ జాగ్రత్తలు పై అవగాహనా కల్పించారు. అధిక ఉష్ణోగ్రతల 40 డిగ్రీలు దాటడం కారణంగా శరీరంలోని అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉంది. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ నీళ్లు, మరియు పుచ్చకాయ, తాటి ముంజలు వంటివి ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమం లొ వచ్చిన పేషెంట్స్ కి, సంతకు వచ్చిన ప్రజలుకు, సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి మజ్జిగ పంపిణి కార్యక్రమం సూపరిటెండెంట్ చేసారు.ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ స్టాఫ్ ఇతరులు పాల్గొన్నారు.

ఉప్పంగలలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు

యానాం (మనసులో మాట), మే 26:

సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించిన డా.బిఆర్ అంబేడ్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఇంటర్నేషనల్ స్పీకర్ కె. రాజా అంబేడ్కర్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పంగల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పులపకూర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగన సభలో విశ్రాంత ఉపాధ్యాయుడు పివి నరసింహమూర్తి,గిడ్ల వీరప్రసాద్, యడ్ల కుటుంబరావు, పెనుమల సుధీర్, గుత్తాల సుబ్రహ్మణ్యం తదితరులు దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. గౌతమ్ యూత్ అసోసియేషన్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని యూత్ అధ్యక్షుడు ముర్రే దుర్గాప్రసాద్, గోడి శ్రీనివాస్ కల్యాణ్, గ్రామ పెద్దలు దాసరి రాజాప్రతాప్, గోడి అజయ్కుమార్ తదితరులు పర్యవేక్షించారు.

ప్రత్తిపాడు నియోజకవర్గ టీ డీ పీ మహానాడు నిర్వహణపై రివ్యూ

ప్రత్తిపాడు (మనసులో మాట) మే 26

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఈనెల 27, 28 తేదీలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడు కార్యక్రమం పై మంగళవారం నియోజకవర్గ పరిశీలకురాలు విజయలక్ష్మి నేతృత్వంలో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా పిలుపు మేరకు నియోజకవర్గ పరిశీలకురాలు విజయలక్ష్మి పార్టీ క్యాంపు కార్యాలయం లో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏర్పాట్లు పై మంగళవారం రివ్యూ మీటింగ్ పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాలుగు మండలాల క్లస్టర్ ఇంచార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

జనగణన త్వరితగతిన పూర్తి చేస్తాం



తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 26 :

పెంటపాడు మండలంలో ఇప్పటివరకు 19,794 ఇళ్లను గుర్తించి 64,793 మందిని జనగణనలో నమోదు చేసినట్లు తహశీల్దార్ ఎం సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం పెంటపాడు తన కార్యాలయంలో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మరో 5600మంది తగ్గుతున్నారని, మరో 874 గృహాలు తాళాలు వేసి ఉన్నట్లు వివరించారు. ఇప్పటివరకు 92 శాతం జనగణన నమోదు చేసినట్లు తెలిపారు. రెండు రోజుల్లో 5600 మందిని గుర్తించి, గణన పూర్తి చేస్తామన్నారు. కాగా, బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు ఉమామహేశ్వర గ్రామంలో అన్ సెటిల్డ్ ఈనాం భూములకు రైతు వారీ పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ హాజరవుతారని, రైతులు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఎంపీడీవో రాంప్రసాద్, సూపర్వైజర్ పాల్గొన్నారు.

కొత్తపేట లో మహానాడు సందడి

- **తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, సంక్షేమ పాలనకు ఆద్యుడు స్వర్గీయ నందమూరి తారక రామరావు జయంతి వేడుకలకు సిద్ధం**

కొత్తపేట(మనసులో మాట) మే 26

రాష్ట్రవ్యాప్తంగా 27, 28 తేదీలలో ఘనంగా మహానాడు వేడుకలు

ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహానాడు వేడుకలకు కొత్తపేట నియోజకవర్గంలో హైబ్రిడ్ విధానంలో నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు నాలుగు మండలాల్లో 10 క్లస్టర్ల ఏర్పాటుప్రతి క్లస్టర్‌లో కార్యకర్తలకు ప్రత్యేక సౌకర్యాలుఆత్రేయపురం, ఆలమూరు మండలాల్లో రెండేసి క్లస్టర్లు, కొత్తపేట, రావులపాలెం మండలాలలో మూడేసి క్లస్టర్లు,ప్రతి క్లస్టర్ కు కోఆర్డినేటర్ల నియామకంతో సీఎం ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించేలా ఎల్ఈడి స్క్రీన్ల ఏర్పాటు

నియోజకవర్గం వ్యాప్తంగా పసుపుమయంతో మహానాడు సందడి. పసుపు జెండాలతో కళకళలాడుతున్న మహానాడు ప్రాంగణాలు

మహిళలు, యువత ప్రాధాన్యతే లక్ష్యంగా మహానాడు నిర్వహణ,మహిళా కార్యకర్తలకు ప్రత్యేక ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో భవిష్యత్ నాయకత్వాన్ని తీర్చిదిద్దడమే క్లస్టర్ విధానం లక్ష్యం మహానాడు తొలి రోజు ఉదయం 9 గంటల,సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమాలు పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్‌కు ఘన నివాళులతో మహానాడు ప్రారంభం, తెలుగుతల్లి గీతంతో ప్రారంభం క్లస్టర్ల వారీగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సమీక్ష నియోజకవర్గం ఏర్పాట్లపై నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే ప్రతి కార్యకర్త మహానాడులో భాగస్వామి కావాలని పిలుపు మహానాడు ద్వారా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న టీడీపీ ప్రతి క్లస్టర్ ఒక మహానాడు వేదిక.

డిజిటల్ మహానాడుకు అంతా సిద్ధం

- **మండల తెదేపా అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి**

కాజులూరు మనసులో మాట మే 26

కాజులూరు మండలంలో నిర్వహించనున్న డిజిటల్ మహానాడు కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి తెలిపారు. మహానాడు విజయవంతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

మంగళవారం

మండలంలోని కోలంక, గొల్లపాలెం, టీ. మామిడాడ గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న మహానాడు వేదికలను పార్టీ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వేదికల వద్ద విద్యుత్, సౌండ్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు, ఇంటర్నెట్ సదుపాయాలు, కార్యకర్తలకు కూర్చునే ఏర్పాట్లు తదితర అంశాలను నాయకులు సమీక్షించారు. డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ మహానాడును పార్టీ శ్రేణులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయని, ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని నారాయణమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై మహానాడులో చర్చలు జరగనున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కోలంక , టీ .మామిడాడ, గొల్లపాలెం క్లస్టర్ ఇన్చార్జీలు వి వీరబ్రహ్మం సలాది సాయిబాబు పలివెల రాజు, డీసీలు వేపకాయల బాబ్జి, దాట్ల విజయ గోపాల రాజు , దాట్ల బుచ్చిబాబు స్థానిక పార్టీ నాయకులు సలాది నానాజీ వెలుగుబంట్ల శ్రీను, నల్లాకుల సత్యనారాయణ, దడాల సత్తి రాజు, కుడిపూడి కొండ ,నందికోళ్ళ రామం, రాయుడు కొండ ,గుబ్బల అర్జున్ , నిమ్మకాయల రామమూర్తి, యువ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీ డి పి మహానాడు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి

- **పరిశీలికులు పెచ్చెట్టి చంద్రమౌళి**

కాకినాడ (మనసులో మాట) మే 26

కాకినాడ సిటీ నియోజకవర్గం నందు 10 క్లస్టర్లలో నిర్వహించే టీ డి పి మహానాడు కార్యక్రమాన్ని ఏర్పాట్లను మహానాడు స్థలాలను మంగళవారం క్షుణ్ణంగా పరిశీలించి, ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం పరిశీలికులు పెచ్చెట్టి చంద్రమౌళి చేసారు. ఈ సందర్భంగా కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు తో ఆయన కలసి పాల్గొని మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మహానాడుకు తరలి వచ్చే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు త్రాగునీరు, మజ్జిగ, అల్పాహారం, భోజన ఏర్పాటు చేయడం జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పని పని చేయాలన్నారు. రెండు రోజుల క్లస్టర్ వారీగా నిర్వహించు మహానాడును కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని టీ డి పి నాయకులకు ఆదేశించారు.కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి మాట్లాడుతూ మే 27, 28 తేదీలలో ప్రతి నియోజకవర్గం నందు క్లస్టర్ వారీగా మహానాడును నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి క్లస్టర్ నందు లైవ్ టెలికాస్ట్ ఎల్ ఈ డి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు .ఈ కార్యక్రమంలో బచ్చు శేఖర్, వనమాడి మోహన్ వర్మ, పంతాడి రాజు, చింతా పేర్రాజు, పలివెల రవి, ఎస్ కే రహీం, చింతలపూడి రవి, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు

మహానాడు ఏర్పాట్లను పర్యవేక్షించిన అబ్జర్వర్ కన్నబాబు

కొత్తపేట (మనసులో మాట) మే 26

కొత్తపేట నియోజకవర్గంలో మహానాడు 2026 ఏర్పాట్లను పార్టీ పరిశీ లకుడు ప్రశాంత్ కుమార్ (కన్నబాబు) మంగళవారం సాయంత్రం పరిశీలించారు..కొత్తపేట మండలం వానపల్లి, మోదేకూరు గ్రామాల్లో కళ్యాణ మండపాలు వద్ద ఏర్పాటు చేసిన 7,8 క్లస్టర్స్ వద్ద స్క్రీన్,డయాస్, సౌండ్ సిస్టం తదితర వాటిని గురించి పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు.. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గనిశెట్టి వీరేష్, క్లస్టర్ ఇంచార్జ్లు పల్లి ఏసు, కముజు గంగాధర్ రావు, రెడ్డి తాతాజీ, యూనిట్ ఇంచార్జ్ బండారు వీరబాబు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండపేట టీడీపీ పరిశీలకురాలుగా తుమ్మల సునీత

కాకినాడ (మనసులో మాట) మే 26

మండపేట నియోజక వర్గం టీడీపీ పరిశీలకురాలు గా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల సునీత రమేష్ నియమించారు. ఈ మేరకు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆమె గతంలో కార్పొరేటర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో ఈ నెల 27,28 తేదీల్లో జరిగే మహానాడు విజయవంతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ బలోపేతం, నాయకులు కార్యకర్తలు మధ్య సమన్వయానికి కృషి చేస్తానని చెప్పారు. తనకు పదవి వచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కు తుమ్మల సునీత రమేష్ కృతజ్ఞతలు తెలిపారు

గాయపడిన నర్సింగ్ ఉద్యోగినికి ఆర్థికసాయం

రాజోలు మే 25, మనసులో మాట:

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం అంతర్వేది కళ్యాణోత్సవ విధులు నిర్వహించి, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ప్రమాదంలో గాయపడిన 104 నర్సింగ్ ఉద్యోగిని కొల్లాబత్తుల మౌనికకు సఖినేటిపల్లి జడ్పీటీసీ దొండపాటి అన్నపూర్ణ ఆర్థికసాయం మంగళవారం అందజేశారు. ఆమె రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం జడ్పీటీసీ అన్నపూర్ణ కుమారుడు వైస్సార్సీపీ జీసీసీ కోకన్వీనర్ దొండపాటి శశికిరణ్ రూ.10 వేల రూపాయలను సఖినేటిపల్లి మూడుతూములు వద్ద ఆమె బందువులకు జడ్పీటీసీ అన్నపూర్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో దొండపాటి మోహన్ బాబు, కొల్లాబత్తుల హేమంత్, కొల్లాబత్తుల శ్యాంబాబు, కాట్రు జాన్, రత్న కుమారి పాల్గొన్నారు. ఫోటో 25.5.26 RZL:2

నకిలీ కుల ధృవీకరణ పత్రం పొంది ఆదివాసిగా చలామణి అవుతున్న కణితి మధు పై చర్యలు తీసుకోవాలి

- **కలెక్టర్ కు పిర్యాదు**
- **ఆదివాసీ JAC ఎటపాక మండల కమిటీ**

ఎటపాక (మనసులో మాట), మే 26:

పోలవరం జిల్లా ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామనివాసి అయినటువంటి కణితి మధుబాబు బిసి (వడ్రంగి) విశ్వబ్రాహ్మణుడైన అనే వ్యక్తి అక్రమ పద్ధతిలో ST(కోయ) కుల ధ్రువీకరణ పత్రము పొందినడని అట్టి వ్యక్తి పై వెంటనే చర్యలు తీసుకోవాలని పోలవరం జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగిందని ఎటపాక మండల ఆదివాసీ జేఏసీ కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ST కోయ కులానికి చెందిన వ్యక్తిని అని చెప్పి అక్కడ ఆదివాసుల అటవీ భూములను ఆక్రమించి ఉన్నాడు. అలాగే అతని సొంత అక్క అయినటువంటి కణితి ఇందిరమ్మ D/o నీలకంఠం నకిలీ ఎస్టి కోయ కుల ధృవీకరణ పత్రంతో గ్రామ వార్డు సచివాలయంలో మహిళా పోలీస్ ఉద్యోగం పొందినారు.ఇట్టి విషయంపై అన్ని ఆధారాలతో పోలవరం జిల్లా కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తక్షణమే విచారణ జరిపిస్తానని కలెక్టర్ గారు హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఆదివాసి జేఏసీ నాయకులు గొంది వెంకటేశ్వర్లు , పోడియం కృష్ణ (మాజీ ఎంపీటీసీ) పూనెం వెంకట్రావు, సవలం ముత్తయ్య, మీడియం సురేష్, సొందే రమేష్ , తెల్లం జంపన్న పాల్గొన్నారు.

డిజిటల్ మహానాడుతో చరిత్ర సృష్టించనున్న టీడీపీ

- **-మహిళా సాధికారత, సాంకేతిక విజన్, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా మహానాడు**
- **హోటల్ జగదీశ్వరీలో అన్ని ఏర్పాట్లు పూర్తి...**
- **కేడర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, పరిశీలకుడు మెట్ల రమణ బాబు దిశానిర్దేశం**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడుకు రాజమహేంద్రవరం నగరం సిద్ధమైంది. నగరంలోని హోటల్ జగదీశ్వరీలో సహా నగరంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న డిజిటల్ మహానాడుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. భారీ ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక సౌండ్ సిస్టమ్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, కార్యకర్తల కోసం ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు తదితర అన్ని సమగ్రంగా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కేడర్‌తో హోటల్ జగదీశ్వరీలో నిర్వహించిన సమావేశానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, పరిశీలకులు మెట్ల రమణబాబు హాజరై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. మహానాడు కార్యక్రమాలను ప్రతి కార్యకర్త గౌరవప్రదంగా, క్రమశిక్షణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, అది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్యాచరణ, ప్రజా సంక్షేమ దిశను నిర్దేశించే మహా వేదిక అన్నారు. పార్టీ స్థాపకులు నందమూరి తారక రామారావు ఆవిష్కరించిన ఆత్మగౌరవ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రతి ఏడాది మహానాడు నిర్వహించడం పార్టీకి ఒక సంప్రదాయమని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలోనే తొలి సారిగా అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ డిజిటల్ వేదికపై మహానాడు నిర్వహించడం తెలుగుదేశం పార్టీ దూరదృష్టికి నిదర్శనమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1,848 క్లస్టర్లలో ఏకకాలంలో డిజిటల్ విధానంలో పార్టీ శ్రేణులను అనుసంధానిస్తూ ప్రతి కార్యకర్తను మహానాడు వేడుకల్లో భాగస్వామిని చేయడం విశేషమన్నారు. సాంకేతికతను కేవలం ప్రసంగాలకే పరిమితం చేయకుండా, దానిని గ్రామ స్థాయి కార్యకర్త వరకు తీసుకెళ్లి వినియోగంలోకి తీసుకురావడంలో తెలుగుదేశం పార్టీ దేశ రాజకీయాల్లోనే ప్రత్యేక గుర్తింపు సంపాదించిందన్నారు. డిజిటల్ పాలన, పారదర్శక వ్యవస్థ, ఆధునిక కమ్యూనికేషన్ విధానాల అమలులో పార్టీ ఎప్పుడూ ముందంజలో ఉందని గుర్తుచేశారు. ఈ ఏడాది మహానాడు ప్రధాన థీమ్ "స్త్రీ శక్తి" కావడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. మహిళల రక్షణ, సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, రాజకీయ ప్రాధాన్యత, సామాజిక సాధికారతకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ మహానాడు దేశానికి చాటి చెప్పబోతుందన్నారు. మహిళలను కుటుంబ పరిమితుల్లో కాకుండా నాయకత్వ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని వివరించారు. సాంకేతికత మరియు మహిళా సాధికారత కలయికతో నిర్వహించబడుతున్న ఈ మహానాడు భవిష్యత్తు రాజకీయాలకు కొత్త దిశానిర్దేశం చేయబోతుందని, పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపబోతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక అనిశ్చిత పరిస్థితుల నేపథ్యంలో ఖర్చుల నియంత్రణ, ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో డిజిటల్ మహానాడు నిర్వహించడం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. భారీ స్థాయి సాంప్రదాయ సభల స్థానంలో డిజిటల్ అనుసంధానం ద్వారా సమయం, ఖర్చు, ఇంధన వినియోగాన్ని తగ్గిస్తూ పర్యావరణ హిత విధానాన్ని అవలంబిస్తున్నామని తెలిపారు. డిజిటల్ మహానాడును విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని, పార్టీ పట్ల నిబద్ధతతో పాల్గొని పసుపు పండుగను ఘన విజయంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

మహానాడుకు ప్రత్యేకంగా రెండు రోజుల ఆతిథ్య ఏర్పాట్లు..

27వ తేదీ బుధవారం మెనూ..

ఉదయం అల్పాహారం :
ఇడ్లీ, మైసూర్ బజ్జి, తేనీరు

మధ్యాహ్న భోజనం :
బ్రెడ్ హల్వా, ప్లెయిన్ బిర్యానీ, చికెన్ కర్రీ, ఎగ్ రోస్ట్, మిక్స్‌డ్ వెజిటబుల్ కర్రీ, వైట్ రైస్, సాంబార్, పాపడ్, పెరుగు, మామిడికాయ

28వ తేదీ గురువారం మెనూ..

ఉదయం అల్పాహారం :
ఉప్మా, మైసూర్ బజ్జి, తేనీరు

మధ్యాహ్న భోజనం..
కేసరి, ప్లెయిన్ బిర్యానీ, చికెన్ కర్రీ, నెత్తళ్లతో ఎగ్ కర్రీ, ములక్కాడ జీడిపప్పు కర్రీ, వైట్ రైస్, సాంబార్, పాపడ్, పెరుగు, ఐస్‌క్రీమ్ అందిస్తున్నారు.

త్వరలో కాకినాడలో మెగా జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన

- **రూ.45 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న కేంద్రం**
- **కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి**

కాకినాడ (మనసులో మాట) మే 26

జిల్లా కేంద్రం కాకినాడ లో త్వరలో జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో ఉప్పాడ, పెద్దాపురం, పిఠాపురం పరిసర ప్రాంతాల్లో చేనేత రంగంపై ఆధారపడి వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, చేనేత ఉత్పత్తులకు స్థానికంగా ఆదరణ ఉన్నప్పటికీ, ఉత్పత్తులను మరింత ప్రోత్సహించి జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారం తో కాకినాడ లో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎన్ హెచ్ డి పి) పథకం ద్వారా కాకినాడ లో వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని గత ఏడాది జూన్ లో కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ వ్రాయగా, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదన అందిన వెంటనే తప్పక ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. దీనికి అనుగుణంగా కాకినాడ జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారులు ఈ ఏడాది మార్చిలో రూ.45 లక్షల వ్యయంతో అంచనాల రూపొందించి రాష్ట్ర అధికారులకు పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం దాన్ని ఆమోదించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన నేపథ్యంలో వస్త్ర ప్రదర్శన ఏర్పాటుకు అవసరమైన నిధులు త్వరితగతిన మంజూరు చేయాలని ఇప్పటికే కేంద్ర టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కు లేఖ రాయగా, సానుకూలంగా స్పందించి త్వరలోనే కాకినాడలో మెగా జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, వస్త్ర ప్రదర్శన ఏర్పాటు ద్వారా స్థానిక చేనేత కార్మికులకు గుర్తింపు లభించడంతో పాటు మార్కెటింగ్ స్థాయి పెరిగి ఆర్థికంగా నిలదొక్కుకుంటారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

రూ.25 కోట్లతో రహదారుల అభివృద్ధి ఎమ్మెల్యే దాట్ల

- **సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన**

యానాం (మనసులో మాట), మే 26:

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తాళ్ళరేవు మండలంలో సుమారు 25 కోట్ల వ్యయంతో రహదారులను అభివృద్ధి చేసినట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన తాళ్ల రేవు, కోరంగి పంచాయతీ సీతారామపురం గ్రామాలలో రూ. 79 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ, బీటీ రహదారులకు దాట్ల సుబ్బరాజు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా స్థానిక దేవీమహల్ సెంటర్లో ఆర్అండ్బి జెఈ లక్ష్మీప్రసన్న అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధికి అధిక నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా తాళ్ళరేవు ప్రధాన రహదారిలో వర్షాకాలంలో నీరు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సిసి రహదారి నిర్మిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక దేవీమహల్ సెంటర్ నుంచి చిన్న వెంకన్నబాబు గుడివరకు ఏడు మీటర్ల వెడల్పుతో 300 మీటర్ల మేర సీసీ రహదారి అదేవిధంగా వై.జంక్షనుంచి గుడ్డివానితూము సెంటర్ వరకు సుమారు 450 మీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, కూటమి నాయకులు ఎంజి సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, వాడ్రేవు వీరబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, రోళ్ల చక్రవర్తి, యనమండ్ర విజయకుమార్, సూరిబాబు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి మందులకు వెళ్తూ మృత్యువు ఒడికి

- **రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి**

పి గన్నవరం మే 26 (మనసులో మాట)

అనారోగ్యంతో బాధపడుతున్న తల్లికి మందులు తీసుకు వచ్చేందుకు వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందిన సంఘటన మొగలికుదురులో మంగళవారం జరిగింది ఈ ప్రమాదంలో గెద్దాడ గ్రామానికి చెందిన గు బ్బల మనోహర్ (22)అక్కడికక్కడే మృతి చెందాడు విజయవాడలో ఏసీ మెకానిక్ గా పనిచేస్తున్న మృతుడు మనోహర్ తల్లికి అనారోగ్యంగా ఉందని సోమవారం రాత్రి స్వగృహం వచ్చాడని కుటుంబ సభ్యులు తెలిపారు తల్లికి మందులు తీసుకురావడానికి తాటిపాక సెంటర్ కు బైక్ పై వెళ్తుండగా మొగలి కుదురు ప్రధాన రోడ్డుపై వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో వెనుక నుంచి వచ్చిన మరో మోటార్ సైకిల్ సడన్ గా మలుపు తిరిగి మనోహర్ బైక్ ను ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడి స్పాట్ లోని చనిపోయాడు అన్నారు మృతుడి తండ్రి బాలశ్రీను ఫిర్యాదు పై నగరం ఎస్ఐ ఏ చైతన్యకుమార్ కేసు నమోదు చేశారు మృతుడు ఆవివా హితుడు చేతికి అంది వచ్చిన కొడుకు మృత్యువాత పడటంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు మనోహర్ మృతితో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది

హోరాహోరీగా కడియం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 26:

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కడియం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం హోరాహోరీగా సాగింది. కడియం ఎంపీటీసీగా గిరజాల బాబు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువస్తుంటే కడియం మాజీ ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురామ్ సమాధానాలు ఇచ్చేందుకు మైకు తీసుకున్నారు. దీనిపై గిరజాల బాబు తీవ్ర అభ్యంతరం తెలిపారు. తాను మాట్లాడుతున్నప్పుడు అడ్డు రావడం తగదని తీవ్ర స్వరంతోనే సమాధానం ఇచ్చారు. పైగా గౌరవ సభ్యుడు కాకుండా ఎలా సమాధానం ఇస్తారంటూ నిలదీశారు. అయితే సభాధ్యక్షుడు సత్యప్రసాద్ మాట్లాడుతూ సభ్యులు ఎవరైనప్పటికీ సమావేశంలో మాట్లాడవచ్చంటూ ప్రొటోకాల్ నిబంధనలకు సరికొత్త భాష్యం చెబూతూ గిరజాల బాబును అడ్డుకునే ప్రయత్నం చేశారు. కడియం ప్రత్యేకాధికారిగా ఉన్న ఎంపీడీఓ రమేష్ ను గౌరవ సభ్యుడిగా తాను అడుగుతున్నానని, తాను లేవనెత్తిన సమస్యలపై అధికారులు సమాధానాలు ఇవ్వకుండా అధ్యక్షుడే అడ్డు పడటం తగదని బాబు అన్నారు. ఇలా అయితే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కాగా గోదావరి లంకల్లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలు మొదలుకుని పలు సమస్యలను గురించి బాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో కడియం ఎంపీటీసీ, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అని చెప్పి నిర్మిస్తున్న వెదురుమూడి రోడ్డు ఒక్కో చోట ఒక్కో కొలతలతో ఎందుకు నిర్మిస్తున్నారంటూ ప్రశ్నించారు. ఇది కచ్చితంగా ఇంజనీరింగ్ వైఫల్యంగా మిగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. కడియం వంతెన నుంచి 350 మీటర్ల దూరం వరకు నిర్మిస్తున్న ఈ రోడ్డు..అసలు నిర్మించే వెడల్పు ఎంత? మధ్యలో డివైడర్ ఎంత వెడల్పు వేస్తారు? డ్రెయినేజీలు ఉన్నాయా? లేవా? అసలు వాటిని నిర్మిస్తారా? లేదా? ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ కొన్ని చోట్ల తక్కువ భూమిని మాత్రమే ఎందుకు తీసుకున్నారు? ఇంకొన్ని చోట్ల ఎక్కువ వెడల్పుతో భూమిని ఎందుకు తీసుకున్నారు ? తదితర అంశాలను సమావేశానికి తెలియజేయాలని కోరారు.

ఆర్ అండ్ బీ అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్ సమాధానం ఇచ్చారు. ఈ రోడ్డు నిర్మాణంపై అనేక అనుమానాలు ఉన్నాయని, మీడియాలో కూడా ఇష్టారీతిన రాస్తున్నారన్నారు. అయితే నాయకులు అందరూ వస్తే రోడ్డు ఎంత వెడల్పు నిర్మిస్తున్నదీ స్వయంగా వివరిస్తానన్నారు.

రెండు రోజుల్లో నాయకులు వస్తే రోడ్డును పరిశీలించొచ్చని వివరించారు. ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్డును, ఎటువంటి ప్రమాదాలు జరక్కుండా నిర్మించాలన్నదే తమ ఉద్దేశమని, ఎంపీపీ కోరితే తాము కూడా అక్కడికి వచ్చి పరిశీలిస్తామని గిరజాల బాబు సమాధానం ఇచ్చారు. లంక భూముల్లో ఎంతో విలువైన నల్లమట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారన్నారు. దీని కోసం గోదావరి నీటి ప్రవాహానికి కూడా అడ్డుకట్ట వేసేశారన్నారు. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో వివరించాలని గిరజాల బాబు డిమాండు చేశారు. ఎవరో వైఎస్సార్సీపీ నాయకులు తవ్వేస్తున్నారంటూ మీడియాలో చెబుతున్నారన్నారు. ఒక వేళ అదే నిజమైతే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి నాయకులు ఏం చేస్తున్నారంటూ బాబు ప్రశ్నించారు. ఈ మండలం ఇంత సస్యశ్యామలంగా ఉండి నర్సీలకు దేశంలోనే పేరుగాంచింది అంటే మట్టి, ఇసుకే కారణమన్నారు. వాటిని అక్రమంగా తవ్వేస్తే భవిష్యత్తు తరాల వారు మనల్ని క్షమించరని, ఇంతటి దారుణమైన చర్యలు చేస్తున్నప్పటికీ అక్రమ తవ్వకందారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటో అర్థం కావడం లేదని బాబు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా కడియంలో రెండవ వంతెన నిర్మించాల్సిన అవసరం ఉందని.. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని బాబు సమావేశం దృష్టికి తెచ్చారు.

మండల కేంద్రమైన కడియంలో విద్యుత్తు సబ్ స్టేషన్ ను ఎంతో ఆర్భాటంగా ప్రారంభించినప్పటికీ వంతెన ఇవతలి వైపు లో ఓల్టేజీ ఇబ్బందులు తప్పడం లేదని బాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. రాత్రి వేళల్లో సైతం కరెంటు సరఫరా సక్రమంగా ఉండకపోవడంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు వర్ణణాతీతంగా ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు తక్షణం విద్యుత్తు సరఫరా ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండు చేశారు. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా వేసవిలో మూగ జీవాల త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు. నిర్మించిన నీటి తొట్టెలు నిర్వహణ లేక వృధాగా పడి ఉన్నాయని బాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కడియం రావిచెట్టు వద్ద ఎంతో మంది ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీరుస్తున్న చేతిపంపు, వాటర్ ట్యాంకు విషయంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో తామే స్వయంగా శుభ్రం చేయించాల్సి వచ్చిందన్నారు. అలాగే భాస్కర్ నగర్ లో పేపర్ మిల్లు సౌజన్యంతో నిర్మించిన త్రాగునీటి ప్లాంట్ చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ అలానే ఉందని తెలిపారు. అలానే సెంటర్లో ఉన్న పంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర బస్టాండులో సురక్షిత మంచినీరు సరఫరా చేసే మోటారు చెడిపోయి నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు, వేసవి తీవ్రత ఉన్నప్పటికీ త్రాగునీటి సరఫరాకు ఇబ్బందుల్లేకుండా చేయాల్సిన అధికారులు, ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదన్నారు. వేసవికి ముందస్తు కార్యాచరణ లేకపోవడం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వేమగిరి కొండమీద నుంచి మురుగునీరు పక్కనే ఉన్న ప్రైవేటు వ్యక్తుల పొలాల్లోకి వచ్చేస్తోందన్నారు. దీనిని గురించి అధికారులకు ఎన్ని సార్లు వివరించినా పట్టించుకోవడం లేదన్నారు. చైతన్య నగర్ పరిధిలో కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సిందిగా సమావేశాన్ని కోరారు. అలాగే పదవీ బాధ్యతలు చేపట్టిన ప్పటికీ గౌరవ ఎంపీటీసీ సభ్యులకు ప్రభుత్వం ఇస్తానన్న గౌరవ వేతనం ఇప్పటి వరకు ఇవ్వలేదని, దీనిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని సభ్యులందరి తరపున గిరజాల బాబు సమావేశాన్ని కోరారు. సుబ్బారావు పేటలో వాటర్ ట్యాంకు నిర్మాణం ఎందుకు ఆలస్యం అవుతోందో ఎవ్వరికీ అర్థం కావడం లేదన్నారు. అంతకు ముందు.. వివిధ శాఖల వారీగా అధికారులు ఆయా శాఖల ప్రగతిని గురించి సమావేశానికి వివరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పంతం గణపతి, కలిదిండి లక్ష్మి, కడియపులంక సొసైటీ ఛైర్మెన్ కమిటీ ఛైర్మన్ గట్టి నరసయ్య, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వీరబ్రహ్మం

అనపర్తి (మనసులో మాట),మే 26:

అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. పోలమూరు గ్రామానికి చెందిన పెదగాడ వీరబ్రహ్మం (53) రోడ్డు ప్రమాదంలో సోమవారం మృతి చెందాడు. మృతుడు వీరబ్రహ్మం బైక్ మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. తన భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇటీవలే పెద్ద కుమారుడి వివాహం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే, పెద్ద కుమారుడి అత్త వారి గ్రామమైన అంగర గ్రామానికి వెళ్లిన వీరబ్రహ్మం, వివాహానికి సంబంధించిన స్వీట్స్ అందజేసి తిరుగు ప్రయాణం ప్రారంభించారు. అంగర గ్రామం నుండి రామవరం మీదుగా తన స్వగ్రామమైన పొలమూరుకు హోండా ప్యాషన్ ప్లస్ బైక్‌పై వస్తుండగా మార్గమధ్యంలో బైక్ అదుపు తప్పి సెల్ఫ్ యాక్సిడెంట్ జరిగినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీరబ్రహ్మం అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న ఎస్సై2 దుర్గాప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు. మృతుడి కుటుంబ సభ్యులు,రక్త బంధువులు సంఘటన స్థలంలోనే

ఉండి కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ ఘటనతో పొలమూరు గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

కలుషిత జలాలు గోదావరిలో కలిపేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు?

- **గలగలా గోదారి... అని గీతం ఆలపిస్తాము... ఇంత కాలుష్యం ఉంటే ఏమని ఆలపించాలి?**
- **ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యానికి నోటీసులు ఎందుకు ఇవ్వలేదు?**
- **రూ. 13 కోట్ల బకాయిలను రాబట్టలేరా?**
- **ప్రజల ముందు సమాధానం చెప్పాల్సింది మేము**
- **పుష్కరాల్లో పన్నీరు స్నానం చేయించక్కర్లేదు... కెమికల్ స్నానం చేయించకూడదు కదా**
- **ఇంతటి కీలక సమస్యలను నా దృష్టికి తీసుకురండి క్యాబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం**
- **ఆంధ్ర పేపర్ మిల్స్ పరిశ్రమ కాలుష్యాన్ని ప్రత్యక్షంగా... తూర్పులంక లాగూన్స్ వరకు వెళ్లి మరీ పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

రాజమహేంద్రవరం బ్యూరో (మనసులో మాట), మే 26:

'మా తెలుగు తల్లికి.. రాష్ట్ర గీతంలో గల గలా గోదారి అని గుండెల నిండా ఆర్తితో ఆలపిస్తాం.. ఇక్కడకు వచ్చి చూస్తే గోదావరి వెలవెలబోతూ.. కాలుష్యంతో నిండిపోతూ కనిపిస్తోంది. ఏమని ఆలపించాలి. ఇంతటి కాలుష్యం కలుస్తున్న నీటిలో మన పిల్లలను స్నానం చేయించే సాహసం చేస్తామా?.. ఇంత దారుణంగా కలుషిత జలాలు గోదావరిలోకి ప్రత్యక్షంగా కలుస్తున్నా అధికారులు ఇంకా మీనమేషాలు ఎందుకు లెక్కిస్తున్నారు?' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది... పరిశ్రమలను ప్రోత్సహించాలని రాయితీ ధరలకు భూములను కేటాయిస్తున్నాం.. ప్రభుత్వం ఎంత సహకరిస్తున్నా, పరిశ్రమలకు కనీసం పర్యావరణ స్పృహ లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. రాజమహేంద్రవరం ఆంధ్ర పేపర్ మిల్స్ లిమిటెడ్ పరిశ్రమ గోదావరిలోకి వదులుతున్న కాలుష్య జలాలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంగళవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. కలుషిత నీటిని శుద్ధిచేసి గోదావరిలోకి విడుదల చేయాలి. తూర్పు లంకలోని లాగూన్స్ (మడుగులు)లో వీటిని వదులుతారు. పవన్ కళ్యాణ్ ఉదయాన్నే వెంకట నగరం ఘాట్ నుంచి పడవలో లాగూన్స్ వరకూ వెళ్లి ప్రత్యక్ష పరిశీలన చేశారు. కాలుష్య నియంత్రణ మండలి మొబైల్ కిట్లతో నీటిలో కాలుష్య కారకాలు ఎంత ఉన్నాయి అన్నది అక్కడికక్కడే పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ప్రత్యక్షంగా గోదావరిలోకి కాలుష్య జలాలు ఈ స్థాయిలో కలుస్తున్నా ఇప్పటి వరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఎందుకు స్పందించలేదని, కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ శంకర్ నాయక్ ను ప్రశ్నించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి కాలుష్య శుద్ధి ఎలా జరుగుతుంది అన్న వివరాలు తెలుసుకుంటున్నారా? క్షేత్ర స్థాయిలోకి వచ్చి ఈ మడుగులను ఎన్నిసార్లు పరిశీలించారు అని ప్రశ్నించారు. గోదావరి మధ్యలోని తూర్పు లంకలో అతి పెద్ద మడుగులలో కాలుష్య కారకాలు ఉన్న నీటిని నిల్వ చేసి తర్వాత, గోదావరిలోకి ఇంకిపోయేలా చేయడం ఏమిటన్నారు. మడుగుల్లోని నీరు మొబైల్ కిట్ లో మరోసారి పరీక్షలు చేయించారు. అక్కడ గుర్రపు డెక్క భారీగా పేరుకొని ఉందంటే కచ్చితంగా జలాలు కలుషితం అయినట్లే కదా అన్నారు.

పెండింగ్ బకాయి రాబట్టలేరా?..

కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు స్నేహపూర్వక భాగస్వామిగా ఉంటుంది. రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు వస్తే, యువతకు ఉపాధి దొరుకుతుందని, రాష్ట్ర ప్రగతి పరుగులు పెడుతుందని భావిస్తాం. అయితే ఇంత స్నేహపూర్వక వాతావరణంలో రాయితీలపై భూములు కేటాయిస్తున్నా సరే పరిశ్రమలు కాలుష్యం నివారణ విషయంలో సరైన దృష్టి పెట్టడం లేదు అనిపిస్తుంది. గాలి, నీరు కాలుష్యం విషయంలో ప్రతి పరిశ్రమ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు తప్పని సరిగా పాటించాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ యాజమాన్యం ప్రభుత్వానికి పన్నులు రూపేణా చెల్లించాల్సిన రూ. 13 కోట్ల బకాయిలను వెంటనే రాబట్టేలా జిల్లా యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వం నుంచి రాయితీలు పొందుతూ బకాయిలు కట్టకపోతే ఎలా? దీనిపై సీరియస్ గా స్పందించండి. అలాగే ప్రతి ఏటా కాలుష్య నియంత్రణకు యాజమాన్యం ఎంత మేర చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటుందో..? పరిశీలించండి. ఇంత దారుణంగా కళ్ళముందే కాలుష్యం జరుగుతున్న ఇప్పటివరకు కాలుష్య నియంత్రణ మండలి అధికారులు యాజమాన్యానికి ఎందుకు నోటీసు ఇవ్వలేదో కూడా నివేదిక ఇవ్వండి అని ఆదేశించారు.

ప్రజలకు సమాధానం చెప్పాల్సింది మేము..

'క్షేత్ర స్థాయిలో పరిస్థితులు చక్కదిద్దాల్సింది అధికారులైతే, ప్రజాక్షేత్రంలో సమాధానం చెప్పాల్సింది ప్రజా ప్రతినిధులుగా మేము. గోదావరి కాలుష్యం మీద నా కార్యాలయానికి ఫిర్యాదులు వస్తున్నాయి. అసలు నిబంధనలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా? పరిస్థితి చూస్తే దారుణంగా ఉంది. ప్రజలు ఏదైనా మమ్మల్ని ప్రశ్నిస్తారు. వారికి సమాధానం చెప్పాల్సింది మేము. ఇక్కడ ఉన్న జలాలు చూశాక పుణ్య స్నానానికి వస్తే రోగాలు వస్తాయి. ఘాట్స్ సుందరీకరణ, ముస్తాబు చేస్తే సరిపోతుందా? అక్కడ స్నానం చేసే నీళ్లు శుద్ధిగా ఉండవద్దా? ఎస్టీపీ ప్లాంట్స్ లో నిబంధనల ప్రకారం శుద్ధి చేస్తున్నారో లేదో చూడాలి. పుష్కరాల్లో పన్నీరు స్నానం చేయించక్కర్లేదు... కెమికల్ స్నానం చేయించకూడదు కదా. కాలుష్య నియంత్రణ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి. నేను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో పాటు క్యాబినెట్ లో చర్చించి బలమైన నిర్ణయం తీసుకుంటాం. స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా దీనిపై సీరియస్ గా దృష్టి సారించాలి. మేము ఉపాధి చూపిస్తున్నాం... మా ఇష్టం వచ్చినట్లు ఉంటాం అనడం సరికాదు. ప్రతి ఒక్కరూ కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలు పాటించి, పర్యావరణానికి తగిన గౌరవం ఇచ్చి ముందుకు వెళ్లాలి. ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్య పరిస్థితిపై సమగ్ర నివేదికను ఇవ్వండి. తదుపరి చర్యలు ఏం తీసుకోవాలి ఎలా ముందుకు వెళ్లాలి అన్న అంశాన్ని క్యాబినెట్లో చర్చిస్తాం " అని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు, జిల్లా అధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు. ఈ పర్యటనలో పవన్ కళ్యాణ్ వెంట రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామ కృష్ణ, ఉన్నతాధికారులు కాంతిలాల్ దండే, శరవణన్, శ్రీమతి కీర్తి చేకూరి ఉన్నారు.

తణుకులో ఘనంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ

- **పార్టీ ఐక్యతను చాటిన నాయకులు, కార్యకర్తలు**

తణుకు (మనసులో మాట) మే, 26:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి (వర్కింగ్ ప్రెసిడెంట్) నారా లోకేష్ సూచనల మేరకు తణుకు పట్టణంలో పార్టీ శ్రేణులు సరికొత్త ఉత్సాహంతో కదంతొక్కాయి. ఇందులో భాగంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ నివాసంపై తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాధాకృష్ణ నివాసం వద్ద ఉదయం నుంచే పండుగ వాతావరణంలో రాజకీయ సందడి నెలకొంది.

పార్టీ అగ్రనాయకత్వ పిలుపు మేరకు నాయకులు, ముఖ్య నేతలు కలిసి జెండాను ఆవిష్కరించారు.

పార్టీ జెండాను ఎగురవేసిన అనంతరం కార్యకర్తలు పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి, ప్రజా పక్షపోరాటాలకు తామంతా కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

అగ్రనాయకత్వం నుంచి వచ్చిన పిలుపుతో నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహం నెలకొందని స్థానిక నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం తణుకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ఉన్న ప్రజాదరణను, క్యాడర్ లోని అంతర్గత ఐక్యతను అంకితభావాన్ని మరోసారి స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

భారత పురుషు బీచ్ వాలీబాల్ జట్టు కెప్టెన్ గా ముదునూరి

అయినవిల్లి (మనసులో మాట) మే 26:

భారత పురుషు బీచ్ వాలీబాల్ జట్టు కెప్టెన్ గా కోనసీమ కుర్రోడు ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామానికి చెందిన ముదునూరి రామకృష్ణం రాజు ఎంపికైనట్లు వాలీబాల్ అసోసియేషన్ కమిటీ ప్రకటించింది. ముదునూరు రామకృష్ణంరాజు అయినవిల్లి మండలం నేదునూరు గ్రామానికి చెందిన సీనియర్ తెదేపా నాయకుడు ప్రస్తుత ఎంపీటీసీ కల్లేపల్లి సుబ్బరాజుకు అల్లుడు. జూన్ నెల నుంచి 7 వరకు చైనీస్ థైపీలో జరిగే ఏవీసీ సీనియర్ ఆసియన్ బీచ్ వాలీబాల్ టూర్ లో రామకృష్ణంరాజు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనన్నారు. అంతర్జాతీయ స్థాయిలో వాలీబాల్ కెప్టెన్ గా ఎంపిక కావడం పట్ల నేదునూరు ,గ్రామస్తులు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ముదునూరి కృష్ణంరాజుకు అభినందనలు తెలిపారు.

మహానాడు–2026కు తణుకు నియోజకవర్గం సిద్ధం



- **10 క్లస్టర్లలో 'మహానాడు' ప్రత్యక్ష ప్రసారాలు: ఎమ్మెల్యే రాధాకృష్ణ**

తణుకు (మనసులో మాట), మే 26:

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక పండుగ 'మహానాడు-2026' నిర్వహణకు తణుకు నియోజకవర్గం సర్వసన్నద్ధమైంది. ఈ నెల 27, 28 తేదీల్లో హైబ్రిడ్ విధానంలో జరగనున్న మహానాడు కార్యక్రమాలను వర్చువల్ పద్ధతిలో వీక్షించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా 10 ప్రత్యేక క్లస్టర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తణుకు ఎమ్మెల్యే జోన్1 రీజినల్ కోఆర్డినేటర్ ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. ఈ ఏడాది మహానాడును 'స్త్రీశక్తి ప్రధానం' అనే ప్రత్యేక థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు ఉదయం గం. 9:00 ల నుండి సాయంత్రం గం.5:00 ల వరకు ప్రత్యేక స్క్రీన్ల ద్వారా ఈ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలు, వార్డుల ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన 10 క్లస్టర్ల వివరాలను తెలిపారు. "తెలుగుదేశం పిలుస్తోంది... రా! కదలి రా!!" అనే నినాదంతో పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ మహానాడును విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రాధాకృష్ణ పిలుపునిచ్చారు. మహానాడు ఇచ్చే స్ఫూర్తితో ప్రతి ఇంటిపైనా తెలుగుదేశం జెండాను సగర్వంగా ఎగరవేయాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

క్లస్టర్ - 1 (అత్తిలి ప్రాంతం): సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపం, అత్తిలి.

క్లస్టర్ - 2 (ఆరవల్లి ప్రాంతం): కొప్పూరి గండిరెడ్డి ఫంక్షన్ హాల్, ఆరవల్లి.

క్లస్టర్ - 3 (మంచిలి ప్రాంతం): బాలాజీ కన్వెన్షన్ హాల్, మంచిలి.

క్లస్టర్ - 4 (వేల్పూరు ప్రాంతం): ఆర్య వైశ్య కళ్యాణ మండపం, వేల్పూరు.

క్లస్టర్ - 5 (తేతలి ప్రాంతం): వారాహి ఫంక్షన్ హాల్, తేతలి.

క్లస్టర్ - 6 (తణుకు టౌన్ 1 - 17 వార్డులు): వీకే ఫంక్షన్ హాల్, తణుకు.

క్లస్టర్ - 7 (తణుకు టౌన్ 18 - 34 వార్డులు): కాపు కళ్యాణ మండపం, తణుకు.

క్లస్టర్ - 8 (కంతేరు ప్రాంతం): శెట్టిబలిజ ఫంక్షన్ హాల్, కంతేరు.

క్లస్టర్ - 9 (ఎలిపాడు ప్రాంతం): ఎస్.ఎన్.ఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్, ఏలేటిపాడు.

క్లస్టర్ - 10 (రేలంగి ప్రాంతం): అక్కమాంబ ఫంక్షన్ హాల్, రేలంగి లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఐ. పోలవరం, మురమళ్ళ గ్రామపంచాయతీలను తనిఖీ చేసిన డెవలప్మెంట్ అధికారి విజయభాస్కర్

ఐ. పోలవరం,(మనసులో మాట) మే 26:

మండల కేంద్రమైన ఐ పోలవరం, మురమళ్ళ గ్రామపంచాయతీలను అమలాపురం డివిజనల్ డెవలప్మెంట్ అధికారి విజయభాస్కర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మురమళ్ళ గ్రామ పంచాయతీ కార్యదర్శి పంతగడ రవిరాజ్ పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ కార్యదర్శి వ్యవహార శైలిపై భాస్కర్ మండిపడ్డారు. అటెండెన్స్ రిజిస్టర్లను ఇతర రికార్డులను చూశారు. సచివాలయ సిబ్బందికి సర్వేలపై సూచనలు చేశారు. జన గణనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి పంతగడ రవిరాజ్ పంచాయతీ నందు, గ్రామ పంచాయతీ ఏరియాలో చెత్త నుండి సంపద సేకరణ లో ఘోరంగా విఫలమయ్యారని ఆయన కార్యదర్శి ప్రత్యేక క్లాసు పీకారు. కార్యదర్శి మ్రొక్కుబడిగా విధులకు హాజరై నట్టు హాజరవుతూ తరచూ గైర హాజరవుతున్నారని డెవలప్మెంట్ అధికారి దృష్టికి రావడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీకి ప్రజలు ఎవరైనా అవసరాల నిమిత్తం వస్తుంటే వారి పట్ల కార్యదర్శి తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ లెక్కలేనితనంగా ఉంటున్నారనే ప్రధాన ఆరోపణ కార్యదర్శి పై ఉంది. పంచాయతీలో పురోగతిని కొనసాగుతున్న సర్వేలు పై రివ్యూ చేశారు. ఐ .పోలవరం గ్రామ సచివాలయంని తనిఖీ చేశారు. రిజిస్టర్లు అటెండెన్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఐ. పోలవరం గ్రామ కార్యదర్శి వెంకట రమణను పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి డిఎల్ఎస్ శర్మ, మండల స్వర్ణ గ్రామ అధికారి వి రాజేష్ ను పంచాయతీల డెవలప్మెంట్పై ఆయన ఆరా తీశారు. అనంతరం ఐ పోలవరం మండల పరిషత్ కార్యాలయంలో ఐలండ్లో పలు పంచాయతీలపై జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. కార్యదర్శులతో ప్రత్యేకంగా సమావేశమై సమగ్ర నివేదిక రాబట్టుకున్నారు. కోనసీమ జిల్లాలో ఐ .పోలవరం మండలంలో శరవేగంగా అభివృద్ధి పనులు గ్రామపంచాయతీల అభివృద్ధి, పురోగతి కొనసాగించాలని కార్యదర్శులకు, స్వర్ణ వార్డు గ్రామ పనులు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మురమళ్ళ గ్రామ కార్యదర్శి పంతగడ్డ రవిరాజు ఏమీ చెప్పలేక నోరు తెలపెట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో చేపట్టిన చెత్త నుండి సంపద సేకరణ కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీల్లో విధిగా నిర్వర్తించాలని ఈ విషయంలో గ్రామ కార్యదర్శి స్వర్ణ గ్రామ అధికారులు పంచాయతీల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే తక్షణమే శాఖా పరమైన చర్యలు తీసుకుని వారిని సస్పెండ్ చేస్తామని అధికారి విజయభాస్కర్ హెచ్చరించారు. గ్రామపంచాయతీల్లో రిజిస్టర్లు అటెండెన్స్ సక్రమంగా లేకపోతే, విధులకు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది సక్రమంగా హాజరు కాకుండా గైర్హాజరైన వారి పట్ల కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. సర్వీసులపై పలు సూచనలు చేశారు. అనంతరం ఐ పోలవరంలో ఎంపీడీవో డిఎల్ఎఫ్ శర్మతో కలిసి చెత్త నుండి సంపద సేకరించి తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కార్యదర్శి వెంకటరమణ వర్మ కంపోస్ట్ కేంద్రాన్ని డెవలప్మెంట్ అధికారి విజయభాస్కరకు చూపారు. తయారీ కేంద్రం వద్ద భాస్కర్ పలు సూచనలు, సలహాలు కార్యదర్శికి ఇచ్చారు.

రెండు రోజుల మహానాడును పసుపు పండుగలా నిర్వహిద్దాం

- **ప్రభుత్వ విప్ దాట్ల.**
- **ఏర్పాట్లు పై ఎమ్మెల్యే సమీక్ష**

ఐ. పోలవరం,(మనసులో మాట),- మే 26:

పార్టీ అధిష్టానం, అధినేతలు మెచ్చేలా... కార్యకర్తల్లో జోష్ నింపేలా తెలుగుదేశం పార్టీకి జీవం పోసే మహానాడు పండుగను రెండు రోజులపాటు పసుపు పండగలా హైబ్రిడ్ పద్ధతిలో ఉత్సాహపూర్తిత వాతావరణంలో ముమ్మిడివరం నియోజకవర్గంలో నిర్వహిద్దామని ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) పిలుపునిచ్చారు. మంగళవారం మురమళ్ళ క్యాంపు కార్యాలయంలో ఆయన పార్టీ ఇంచార్జ్ సుంకర పావని, పార్టీ శ్రేణులు, క్లస్టర్ ఇన్చార్జులు, ముఖ్య నేతలు తో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించే మహానాడు సమావేశాలపై క్లస్టర్ ఇన్చార్జిలతో ఎమ్మెల్యే బుచ్చిబాబు చర్చించారు. నియోజకవర్గ నాయకులతో ఆయన మాట్లాడుతూ అభిప్రాయాలు పరిగణలో తీసుకున్నారు. ప్రస్తుత వేసవి లో మండే ఎండలు ఎక్కువగా ఉన్నందున మహానాడుకు హాజరయ్యే వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహానాడుకు స్త్రీ శక్తి థీమ్ మహిళలు హాజరయ్యేలా ఏర్పాట్లపై చర్చించారు . ఈ కార్యక్రమంలో మహానాడు ముమ్మిడివరం నియోజకవర్గ ఇన్చార్జ్ సుంకర పావని మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు, రాష్ట్ర తెలుగు యువత సీనియర్ ప్రతినిధి దాట్ల పృథ్వీరాజ్, మండల టిడిపి అధ్యక్షులు సాగిరాజు సూరిబాబు రాజు, చెల్లి సురేష్, కట్ట సత్తిబాబు, కౌన్సిలర్ అడబాల సతీష్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ వనచర్ల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాణాసంచా తయారు చేసిన, అమ్మిన చర్యలు తప్పవు

- **జగ్గంపేటలో బాణాసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు**

జగ్గంపేట,(మనసులో మాట) మే 26:

బాణాసంచా తయారుచేసిన, అమ్మిన చర్యలు తప్పవని జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు హెచ్చరించారు .మంగళవారం జగ్గంపేట శివారు మాట్లగుంట వద్ద బాణాసంచా తయారీ కేంద్రాన్ని జగ్గంపేట తహసిల్దార్ రమేష్, ఎస్సై రఘునాథరావు, పెద్దాపురం లేబర్ ఆఫీసర్, జగ్గంపేట అగ్నిమాపక సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు బాణాసంచా తయారు చేయడం, అమ్మకాలు జరపడం వంటివి చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ బాణాసంచా తయారు చేయడం, అమ్మకానికి అనుమతులు లేవని స్పష్టం చేశారు.

మనసులోమాట KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా ఇర్కులిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

టీడీపీకి మహానాడు సంస్థాగత స్ఫూర్తికి ప్రతీక

- ఇంధన పొదుపులో భాగంగా మే 27, 28 తేదీలలో ఎన్టీఆర్ భవన్ నుంచి ప్రత్యక్ష ప్రసారాలు
- పార్టీఆదేశాలు మేరకు నూజివీడు నియోజకవర్గం లోని 10-క్లస్టర్లో హైబ్రిడ్ మహానాడు నిర్వహణ
- నాలుగు మండలాలుతో పాటు నూజివీడు పట్టణంతో కలిపి 5 చోట్ల మహానాడు నిర్వహణను విజయవంతం చెయ్యాలి
- రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి పార్టీ అడ్డుకుంటుందని వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు
- పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రమన్న పాజిటివ్ వైబ్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నాయి
- ఖతార్ దేశం నుండి రాష్ట్రానికి పెట్టుబడులతో పారిశ్రామికవేత్తలు
- ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేస్తే... పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసారు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు(మనసులో మాట) మే 26:

నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయం మంగళవారం "నెల 27, 28 తేదీల్లో నూజివీడు నియోజకవర్గంలో నిర్వహించే మహానాడు కార్యక్రమం, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, భారీ పరిశ్రమలు స్థాపన వైసిపి పార్టీ అడ్డుకుతుందని ప్రజలు ఎప్పటికీ క్షమించరు" అంశాలుపై పాత్రికేయులు సమావేశాన్ని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం కాదని, టీడీపీ పార్టీ బలం, క్రమశిక్షణ, సంస్థాగత స్ఫూర్తికి ప్రతీక అన్నారు. ఇంధన పొదుపులో భాగంగా తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు2026 మే 27, 28 తేదీలలో ఎన్టీఆర్ భవన్ నుంచి ప్రత్యక్షప్రసారాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పార్టీఆదేశాలు మేరకు నూజివీడు నియోజకవర్గం లోని 10క్లస్టర్లో హైబ్రిడ్ మహానాడు నిర్వహణ విజయవంతంగా అయ్యేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. స్త్రీశక్తి ప్రధాన థీమ్ గా మహానాడును నిర్వహిస్తున్నామని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో నాలుగు మండలాలుతో పాటు నూజివీడు పట్టణంతో కలిపి 5 చోట్ల మహానాడును నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి

వేగంగా ముందుకు సాగుతోందని, వైసిపి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుతో పాటు భారీ పెట్టుబడులు, పరిశ్రమలు స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. అయితే రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, యువతకు ఉపాధి అవకాశాలు కలగడం వైసీపీ పార్టీకి ఇష్టం లేకుండా వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. పరిశ్రమలు ఏర్పాటుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను రాజకీయ ప్రయోజనాలు కోసం అడ్డుకునే ప్రయత్నం వైసీపీ నాయకులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో జరుగుతున్నఅభివృద్ధిని పరిశీలిస్తున్న ప్రపంచదేశాలలోని పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుకూలమని భావిస్తున్నారన్నారు. పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రమన్న పాజిటివ్ వైబ్స్ ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నాయన్నారు. ఖతార్ దేశం నుండి రాష్ట్రానికి పెట్టుబడులకు అక్కడి పారిశ్రామికవేత్తలు ఆలోచనలు చేస్తున్నారని, వారు పరిశ్రమలు ఏర్పాటుకు ఎటువంటి సమస్యలు లేకుండా అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామని చెప్పామన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేస్తే...పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసారన్నారు. హైదరాబాద్ లో మతకల్లోలాలతో అట్టుడికి పోయే సమయంలో చంద్రబాబునాయుడు పాలనలో సాఫ్ట్ వేర్ రంగంతో అభివృద్ధి చేసిచూపారని, దాంతో మతకల్లోలాలు రూపుమాసిపోయి హైదరాబాద్ కాజేమోపాలిటన్ సిటీగా రూపొందిందన్నారు. అదేవిధంగా రాయలసీమ ను గత ప్రభుత్వ ఫ్యాక్షన్ ప్రాంతంగా చేస్తే, గత ప్రభుత్వం 5 సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని చేసి అక్కడ పారిశ్రామికంగా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం పారదర్శక విధానాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కొత్త పెట్టుబడులు రాష్ట్ర ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ అడ్డంకులు వచ్చినా రాష్ట్ర ప్రగతిని ఆపలేరని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

ఉపాధి కూలీలకు చల్లని మజ్జిగ, కూల్ డ్రింక్స్,పంపిణీ చేసిన జగ్గంపేట టిడిపి నేతలు

జగ్గంపేట (మనసులో మాట) మే 26:

ఎండలు తీవ్రంగా మండుతున్న నేపథ్యంలో జగ్గంపేట టీడీపీ నేతలు మానవతా స్పందన చాటుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు జీనుమణి బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు, టౌన్ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగిరాంబాబు ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, చల్లని మంచినీళ్లు, కూల్ డ్రింక్స్ పంపిణీ చేశారు. ఉపాధి హామీ పనుల్లో చెమటోడ్చి కష్టపడుతున్న కూలీల దాహార్తిని తీర్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. భానుడి భగభగలతో అలమటిస్తున్న కూలీలకు చల్లని పానీయాలు అందించి ఉపశమనం కలిగించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు మాట్లాడుతూ, కార్మికుల కష్టాల్లో ఎల్లప్పుడూ తోడుగా ఉంటామని, వారి సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. టీడీపీ నేతల ఈ చొరవను స్థానికులు, కూలీలు అభినందించారు .ఈ కార్యక్రమంలో టౌన్ తెలుగు యువత అధ్యక్షుడు కొండ్రోతు శ్రీను, సీతానగరం టిడిపి అధ్యక్షుడు ముత్యాల సత్యనారాయణ (బుజ్జి), తాతినేని నాగేశ్వరరావు, నలమాటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కిషోరి బాలికలకు అవగాహన సదస్సు..

- •వ్యాయామం ప్రాముఖ్యత, యుక్తవయసు గర్భధారణ సమస్యలపై అవగాహన

పిఠాపురం, (మనసులో మాట) మే 26

:మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.హెచ్. లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసీడీఎస్ సీడీపీవో మోకా శ్రీకళ ఆధ్వర్యంలో కిషోరి వికాసం వేసవి కార్యక్రమాలలో భాగంగా పిఠాపురం మండలం భోగాపురం, బి.ప్రత్తిపాడు గ్రామాలలో ప్రత్యేక

అవగాహన సదస్సులు నిర్వహించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో కౌమార బాలికల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలలో శారీరక వ్యాయామం యొక్క ప్రాముఖ్యత మరియు యుక్తవయసులో గర్భధారణ వల్ల కలిగే నష్టాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు ఈ సమావేశాలకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె సత్యనారాయణమ్మ, మహిళా సంరక్షణ కార్యదర్శి ఎ శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కౌమార దశలో ఉన్న బాలికలు నిత్యం శారీరక వ్యాయామం చేయడం వల్ల మానసిక, శారీరక దృఢత్వం లభిస్తుందని తెలిపారు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ, 18 సంవత్సరాల లోపు గర్భం దాల్చడం వల్ల తీవ్ర రక్త హీనత, పోషకాహార లోపం ప్రసవ సమయంలో ప్రాణాపాయం వంటి సమస్యలు ఎదురవుతాయని హెచ్చరించారు. బాలికల ఆరోగ్యం, విద్యపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు, కిషోరి బాలికలు మహిళలు పాల్గొన్నారు.

శ్రీ గొంపమ్మ అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమం

కోటనందూరు (మనసులో మాట) మే 26

కోటనందూరు మండలం జగన్నాధపురం పరిధిలోని పంట పొలాల్లో, గొంపలో కొలువై ఉన్న ప్రకృతి స్వరూపిణి శ్రీ గొంపమ్మ తల్లి అమ్మవారి అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఏటా సాంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ వేడుకకు చుట్టుపక్కల గ్రామాల నుంచి రైతులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పొలాల మధ్య వెలసిన అమ్మవారికి ఉదయం నుంచే రైతులంతా కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పంటలు బాగా పండాలని, గ్రామాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మొక్కులు చెల్లించుకున్నారు.

పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు భారీస్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయితే ఈ అన్న సమారాధనలో ఒక ప్రత్యేక విశేషం చోటుచేసుకుంది. సాధారణంగా ఆలయాల్లో శాకాహార ప్రసాదాలు వడ్డించడం ఆనవాయితీ కాగా, ఇక్కడ అమ్మవారి సాంప్రదాయం ప్రకారం అన్న సమారాధనలో భాగంగా భక్తులకు చికెన్ (కోడికూర) వడ్డించడం విశేషం. ఈ ప్రత్యేక ప్రసాదాన్ని స్వీకరించేందుకు భక్తులు బారులు తీరారు. ఈ ప్రాంత రైతుల ఏకతాటికీ, అమ్మవారిపై ఉన్న అపారమైన భక్తిశ్రద్ధలకు నిదర్శనంగా నిలిచిన ఈ వేడుక స్థానికంగా పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది